
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
16
మంగళవారం 1 ఆగస్టు 2017



భద్రాద్రి మాస్టర్‌ప్లాన్‌కు

గ్రీన్‌సిగ్నల్‌!

చినజీయర్‌స్వామిని కలిసిన మంత్రి తుమ్మల, ఆర్కిటెక్ట్‌ ఆనంద్‌సాయి

రామాలయ అభివృద్ధి ప్రణాళికలపై కుదిరిన ఏకాభిప్రాయం

వారంలో సీఎంకు అందజేత

కేసీఆర్‌ ఆమోదమే తరువాయి

16



హైదరాబాద్‌లో చినజీయర్‌స్వామిని కలిసి భద్రాద్రి మాస్టర్‌ప్లాన్‌పై చర్చిస్తున్న మంత్రి తుమ్మల, ఆర్కిటెక్ట్‌ ఆనంద్‌సాయి

కల్తీ కార్ఖానా..!

- 'నకిలీ'లకు నెలవుగా జిల్లా
- కోల్డ్‌స్టోరేజీల్లో కల్తీ మిర్చి విత్తనాలు..?
- ఖమ్మం నుంచి గుంటూరుకు తరలింపు
- అక్కడే ప్యాకింగ్‌.. ఆ తర్వాత ఇతర ప్రాంతాలకు
- కల్తీకారం, అల్లం కూడా ఇక్కడినుంచే..

జిల్లా కల్తీ విత్తనాల కార్ఖానాగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆహార పదార్థాలనే కాదు.. రైతన్న వెన్ను విరిచేలా విత్తన కల్తీకి పాల్పడుతున్నారు కొందరు అక్రమార్కులు. గతేడాది జిల్లా అన్నదాతను కల్తీ మిర్చి విత్తనాలు కుంగదీసిన విషయాన్ని ఇంకా ఎవరూ మరిచిపోలేదు. మళ్లీ అదే తరహా దందా సాగుతున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు అక్రమార్కులు ఏకంగా జిల్లాలోని పలు కోల్డ్‌స్టోరేజీలను కేంద్రంగా చేసుకుని మాయాజాలానికి తెరలేపారని తెలుస్తోంది. ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నట్టు సమాచారం.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

11



ఖమ్మం శ్రీటౌన్‌ ప్రాంతంలో కల్తీ ఉత్పత్తుల కేంద్రంపై దాడిచేసి నిల్వలను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్‌ సీఐ శ్రీనివాసరెడ్డి (ఫైల్‌)



కారం వ్యర్థాల బస్తాలు (ఫైల్‌)



ఇటీవల ఖమ్మం నగరంలో వెలుగుచూసిన అల్లం కల్తీకి వాడిన గమ్‌ డబ్బాలు



రఘునాథపాలెం మండలం హర్యాతండాలో చెట్టుకింద అంగన్‌వాడీకేంద్రాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ

కష్టాలు

- గదులు లేక చెట్లకిందనే చిన్నారులు
- సౌకర్యాలు కల్పించకుండా అస్తవ్యస్త నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు

11

రెవెన్యూ ఉద్యోగుల

చేతివాటం!

- అక్రమార్కుల చేతికి పాస్‌ పుస్తకాలు
- 'ఐవోబీ' స్కాంలో కొత్త కోణం..
- రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా అధికారుల సమావేశం
- కేసు పురోగతిపై సమీక్ష
- స్పెషల్‌ టాస్క్‌ఫోర్స్‌ బృందాల ఏర్పాటుకు కలెక్టర్‌ ఆదేశం

నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలతో కొందరు రుణాలు పొందిన వ్యవహారం సంచలనం రేపింది. ఇదంతా రెవెన్యూ శాఖలోని కొందరు సిబ్బంది చేతి వాటం కారణంగానే జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి చేరాయన్న అంశం తెరపైకి వచ్చింది. రెవెన్యూలో కొందరు కింది స్థాయి సిబ్బంది పాస్‌పుస్తకాలను అమ్ముకున్నారని.. దీనిపై పూర్తి దర్యాప్తు జరిగితే అసలు విషయం వెలుగులోకి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కేసు పురోగతిపై సోమవారం సమీక్ష నిర్వహించిన జిల్లా అధికారులు స్పెషల్‌ టాస్క్‌ఫోర్స్‌ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

6

- సత్తుపల్లి/ఖమ్మం కలెక్టరేట్‌



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్‌ లోకేష్‌కుమార్‌, చిత్రంలో సీపీ తఫ్సీర్‌ ఇక్బాల్‌

తండాలకు..

పంచాయతీ యోగం..?

- గుర్తింపునకు ప్రభుత్వ యోచన
- జిల్లాలో 65, భద్రాద్రి జిల్లాలో 137 కొత్త పంచాయితీలు..?
- ప్రభుత్వానికి అధికారుల నివేదిక...

8

ఒడిషా టు ముంబై

వయా ఖమ్మం

రైల్లో గంజాయి అక్రమరవాణా

14కిలోల సరకు పట్టివేత

అడ్డాగా 'కోణార్క్‌'



సోమవారం కోణార్క్‌ఎక్స్‌ప్రెస్‌లో స్వాధీనం చేసుకున్న గంజాయి మూటలు

తిరుమలాయపాలెంలో మరో రెండుకిలోల పట్టివేత

6

మినీ లోకం



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ఖమ్మంక్రైం: రైలు కిందపడి ఖమ్మంలో ఓ వ్యక్తి సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక పాకబండ బజార్‌కు చెందిన భూపతి రాములు(30) టైలరింగ్ వృత్తితో జీవనోపాధి పొందుతున్నాడు. తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపానికి గురై ఆదివారం రాత్రి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున గుర్తించిన రైల్వేసిబ్బంది ..మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లింగపాలెం గ్రామంలో యువకుడి ఆత్మహత్య

వేంసూరు: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈ సంఘటన వేంసూరు మండలం లింగపాలెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాయల సత్తిబాబు (27).. అనే యువకుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మస్తాపానికి గురయ్యాడు. ఈ నెల 22వ తేదీన ఆత్యహత్యయత్నానికి పాల్పడగా.. చికిత్సకోసం అతన్ని హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ.. ఆదివారం మృతి చెందాడు.

ఫిర్యాదులపై సమగ్ర దర్యాప్తు చేయాలి

'ప్రజాదివస్‌లో' సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మంక్రైం: ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులపై సమగ్ర దర్యాప్తు జరిపి.. వాస్తవమైతే నిందితులపై కేసు నమోదుచేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో సీపీ మాట్లాడారు. వివిధ కేసులకు సంబంధించి ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలలనుంచి వచ్చిన ప్రజలు అందజేసిన ఫిర్యాదులను సీపీ ఇక్బాల్ పరిశీలించారు. చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ఉత్తమ డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం
'ప్రమాదరహిత' వారోత్సవాల ముగింపులో సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మంసాంస్కృతికం: ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బస్సులను నడిపిన ఉత్తమ డ్రైవర్లను అందరూ స్ఫూర్తిగాతీసుకోవాలని ఖమ్మం పోలీస్‌కమిషర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. ఖమ్మంలోని ఆర్టీసీడిపోలో సోమవారం 'ప్రమాదరహిత' వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో సీపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత హరితహారంలో మొక్కనాటారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి, ప్రసంగించారు. వాహనాలను నడిపేటప్పుడు తగుజాగ్రత్త వహించాలని సూచించారు. అతివేగం అనేది పనికిరాదని, ప్రయాణికులను క్షేమంగా గమ్యానికి చేర్చటమే ప్రధానమన్నారు. రోడ్లపై ప్రజలు, వాహనదారులు ఉంటారని.. వేగాన్ని నియంత్రించుకోవటం ద్వారా వాహనాలను నడపడం అందరికీ మంచిదన్నారు. ప్రమాదాలతో ఎంతో నష్టం జరుగుతోందని సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. తమ సర్వీస్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపడం అభినందనీయమని కొనియాడారు. ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్(విజిలెన్సు) వెంకటరావు మాట్లాడుతూ.. ప్రమాదాలకు 80శాతం కేసుల్లో డ్రైవర్ల తప్పు ఉంటుందన్నారు. అనుకోకుండా వచ్చి బస్సుకు తగిలినా.. అది మన నిర్లక్ష్యమేనన్నారు. మనం జాగ్రత్తగాఉన్నా.. ఎదుటి వారు జాగ్రత్తగా ఉంటారన్న నమ్మకం లేదని జేడీ పేర్కొన్నారు. ప్రమాదంజరిగితే అందరికీ నష్టమేనన్నారు. డ్రైవర్ కుటుంబంతో పాటు బాధితుడికుటుంబం, కార్పొరేషన్ అధికారులకు కూడా నష్టం కలుగుతుందన్నారు. మనసు ప్రశాంతంగా ఉండి, మద్యం సేవించకుండా, సెలఫోన్ మాట్లాడకుండా వాహనాలన నడపాలన్నారు. డ్రైవర్లకు మానసికప్రశాంతత ఎంతో అవసరమని ఇన్‌చార్జ్ డీటీవో ధన్‌రాజ్‌బజాజ్ అన్నారు. నగరాలు, పట్టణప్రాంతాల్లో చాలావరకు వేగంతగ్గించి వాహనాలను నడపాలన్నారు. రీజనల్‌స్థాయిలో ముగ్గురు ఉత్తమడ్రైవర్లు ఎం.జగ్గయ్య (భద్రాచలం), పి.వెంకన్న(ఖమ్మం) ఎస్‌కె.జాని(ఖమ్మం)ని శాలువాలు, బొకే, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలోని ఆరుడిపోల పరిధిలో ప్రతిడిపోనుంచి ముగ్గురు డ్రైవర్ల చొప్పున ఎలాంటి ప్రమాదాలు జరపని18మందిని సన్మానించారు. మెకానిక్, ఎలక్ట్రిక్ విభాగాల్లో ఏడుగురికి న గదు అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గణేష్, ఆర్ఎం. శివకుమార్, ఖమ్మం డీవీఎం జగన్, కొత్తగూడెం డీవీఎం, ఖమ్మం డీఎం డీవీఎస్ నారాయణ, సీఐ స్వామి, సత్తుపల్లి డీఎం జేవీ బాబు, వివిధ డిపోల డీఎంలు పాల్గొన్నారు.



ప్రమాదరహిత వారోత్సవ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రఘునాథపాలెం: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతిచెందాడు. మండలం లోని వీవీపాలెం స్టేజీవద్ద ఆదివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. బాధితుడు చికిత్స పొందుతూ.. సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఎస్ఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. వీవీపాలేం గ్రామానికిచెందిన మాళోతు రాజశేఖర్(22) కూలిపనులు చేస్తూ.. జీవిస్తున్నాడు. ఆదివారంరాత్రి 11గంటల సమయంలో ఇంటినుంచి బయటకెళ్లాడు. ఖమ్మం వెళ్లేందుకు స్టేజీవద్దకు చేరకున్నాడు. రోడ్డుదాటుతున్న క్రమంలో వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఆ సమయంలో అక్కడేఉన్న బానోత్‌శంకర్ ఇంటికి సమాచారం అందించగా.. కుటుంబసభ్యుల అక్కడకు చేరుకొని రాజశేఖర్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ.. సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. తల్లి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన రాజశేఖర్(ఫైల్)

గాయపడి మరో ఇద్దరు..

కారేపల్లి: మండల పరిధిలోని భాగ్యనగర్ తండావద్ద అదివారంరాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారుసైకిళ్లు ఢీకొన్న సంఘటనలో గుగులోత్ రామదాసు(33), దీపక్‌కోరీ(27) గాయపడ్డారు. వివరాల ప్రకారం.. ఇల్లెందునుంచి భాగ్యనగర్‌తండాలోని తన ఇంటికివస్తున్న రామదాసు, ఖమ్మంనుంచి ఇల్లెందు వెళ్తున్న దీపక్‌కోరీ.. ఎదురెదురుగా వాహనాలతోవచ్చి బలంగా ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలవడంతో స్థానికులు వీరిని పీహెచ్‌సీకి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో ఖమ్మం ప్రధానాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ.. రామదాసు సోమవారం మృతిచెందాడు. ఇతను ఖమ్మం నగరంలోని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. రామదాసుకు భార్య, ఇద్దరు కూతుళ్లున్నారు.

● మరో బాధితుడు దీపక్‌కోరిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదుచేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని డిప్లొమా విద్యార్థిని ఆత్మహత్య

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెంలో బుడిగ భవాని(18) అనే విద్యార్థిని పాలిటెక్నిక్ (ఫైనలియర్) చదువుతోంది. సోమవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ రాసూరి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బుడిగ నరసింహారావు, పద్మ దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్తె భవాని.. చిన్నతనంనుంచి సింగరాయపాలెంలో ఉన్న తన అమ్మమ్మ, తాతయ్య అయిన పర్సగాని లక్ష్మయ్య, భాగ్యమ్మ ఇంట్లోనే ఉంటోంది. అక్కడినుంచే పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్తోంది. తల్లిదండ్రులు పాల్వంచలో ఉంటారు. భవానికి ఇటీవల ఆమె మేనమామతో వివాహం చేసేందుకు నిర్ణయించారు. అప్పటినుంచి భవాని సంతోషంగా ఉండటంలేదని, చదువు ఆపాల్సివస్తుందేమోనని కలత చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



ఆత్మహత్య చేసుకున్న భవాని (భవానిఫైల్‌ఫొటో)

'విధి నిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి'

పెనుబల్లి: విద్యుత్తు సంస్థలో ఇప్పటి వరకు వివిధ బాధ్యతలు నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికులు సంస్థలో భాగస్వాములైనందున తమ విధులను మరింత బాధ్యతాయుతంగా నిర్వహించాలని విద్యుత్ శాఖ సత్తుపల్లి ఏడీఈ జీవన్ కుమార్ తెలిపారు. ఆయన సోమవారం పెనుబల్లి మండలంలో వివిధ సబ్ స్టేషన్లలో ఆపరేటర్లు వాచ్‌మెన్‌లుగా పనిచేసిన కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించినట్లు ధృవపత్రాలు అందజేసిన అనంతరం వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఏఈ భుజంగ కుమార్, ఉత్తర్వులు అందుకొన్న ఆపరేటర్లు పెరుమాళ్ల రవీందర్, రామదాసు, భాస్కర్, సురేష్, జగన్, రామకృష్ణ, రాంబాబు, సాంబశివరావు ఉన్నారు.

దాతల సహకారం మరువలేనిది

● ఎమ్మెల్యే వెంకటవీరయ్య



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ: ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం తల్లాడ మండలం తెలగవరం ప్రాథమిక పాఠశాలలో నున్నా నాగేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి నున్నా నాగేశ్వరరావు జ్ఞాపకార్థం డిజిటల్ టీవీ, బల్లలు, కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముఖ్య భద్రత అధికారి నరుకుళ్ల త్రినాథ్, సర్పంచ్ ముష్వా మురళీధర్‌రావు, ఎంఈవో ఎన్.దామోదర్‌ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణంరాజు, సాయిరామ్, ఎస్ఎంసీ చైర్మన్ చిలివేరు రామారావు, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి, వివిధ పార్టీల నాయకులు దూపాటి భద్రరాజు, కేతినేని చలపతిరావు, కొమ్మినేని ప్రభాకర్‌రావు, రెడ్డెం వీరమోహన్ రెడ్డి, నున్నా నవీన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ
అందరి బాధ్యత

జిల్లా యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి అధికారి పరంధామరెడ్డి
ఏరుగట్ల, చింతగూడెంలో మొక్కలు నాటిన జడ్పీ సీఈవో



ఏరుగట్లలో మొక్కలు నాటుతున్న జడ్పీ సీఈవో నగేష్

తల్లాడ: పర్యావరణాన్ని పరిరక్షించే మొక్కలు నాటి వాటిని సంరక్షించటాన్ని ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని జిల్లా యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి అధికారి(డీవైఎస్‌వో) ఎం.పరంధామరెడ్డి అన్నారు. దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్, ఐడియా సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడలో హరితహారం కార్యక్రమం జరిగింది. స్థానిక యూనివర్సల్, బాలభారతి విద్యాలయాలకు చెందిన విద్యార్థులతో హరితహారం అవగాహన ర్యాలీ తల్లాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవరపల్లి శిరీష, ఎస్ఐ మేడా ప్రసాద్, ఈవోఆర్డీ సుందర్‌రెడ్డి, ఎంఈవో దామోదర్‌ప్రసాద్, యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శి పుప్పాళ్ల కృష్ణారావు, యూనివర్సల్, బాలభారతి విద్యాసంస్థల నిర్వాహకులు టీకే.ప్రసన్నన్, కోటగిరి ప్రవీణ్, ఎస్ఎస్‌వై సభ్యులు దారా విష్ణుమోహన్‌రావు, పులబాల వెంకటేశ్వర్లు, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ అధ్యక్షుడు దుగ్గిదేవర అజయ్‌కుమార్, సహాధ్యక్షుడు రాయల శ్రీనివాసరావు(చంటి), కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, మూలగుండ్ల నాగేశ్వరరావు, మేడి రామారావు, దుగ్గిదేవర శివనాగబాబు, సైదేశ్వరరావు, దాసరి నరేష్ పాల్గొన్నారు.

పెనుబల్లి: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో ప్రజలు, అధికారులు కృషి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో నారబాక నగేష్ అన్నారు. హరితహారంలో భాగంగా ఆయన సోమవారం ఏరుగట్ల, చింతగూడెం గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏరుగట్ల గ్రామంలో నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఆయన వెంట పెనుబల్లి ఎంపీడీవో ఆర్వీ సుబ్రమణ్యం, ఈవోఆర్డీ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు ఎల్వీ ప్రసాద్‌రావు, ఆర్.నీరజ, సర్పంచ్‌లు కృష్ణయ్య, గూడూరు శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్: మనం నాటిన మొక్కలే మానవాళికి ప్రాణ దాతలని సత్తుపల్లి ఎంపీడీవో ఎన్.రవి అన్నారు. సోమవారం సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీలోని కొమ్ముగూడెం, భాసారం, తొగ్గూడెం అటవీప్రాంతంలో అటవీశాఖ అధికారులతో కలిసి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాది హరితహారం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలో అన్నిశాఖల ఆధ్వర్యంలో పది లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో బాబురావు పాల్గొన్నారు.

కల్లూరు: మండలంలోని చండ్రుపట్ల గ్రామంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. స్థానిక ఏఎస్పై శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయుడు కావేటి కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాకాల రమేష్, మౌలాలి, గౌస్, మధు, ఎండీ. మక్బుల్, విద్యార్థులు పాల్గొన్నారు. కల్లూరు పంచాయతీ శివారులోని కృష్ణయ్య బంజర్ గ్రామంలో నెహ్రూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగుబాయి, ఎంపీడీవో శివకుమారి, యూత్ క్లబ్ అధ్యక్షుడు పెద్దబోయిన రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



చండ్రుపట్ల పాఠశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం



తల్లాడలో హరితహారం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కొమ్ముగూడెంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో రవి

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	గౌతమ్‌నంద
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	దండుపాళ్యం-2
శ్రీకృష్ణ	వైశాఖం

వేంసూరు మండల సమాచారం

రూరల్ సీఐ	9440795331
ఎస్ఐ	9440904265
తహసీల్దార్	9701346965
ఎంపీడీవో	9440906920
ఈవోఆర్డీ	9441289321
ఎంఈవో	9908424980
వ్యవసాయాధికారి	7288894238
పశువైద్యాధికారి	9618645677
విద్యుత్‌శాఖ ఏఈ	9440814134
ఈజీఎస్ ఏపీవో	7095502070
ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు	
సూపర్‌వైజరు-1	7095556853
సూపర్‌వైజరు-2	7095556851
సూపర్‌వైజరు-3	9949760934

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

మండల పరిషత్ కాంప్లెక్స్‌లో నాగుపాము



కాంప్లెక్స్‌లోకి ప్రవేశించిన నాగుపాము

పెనుబల్లి: మండల పరిషత్ కాంప్లెక్స్‌లో సోమవారం నాగుపాము హల్‌చల్ చేసింది. కాంప్లెక్స్‌లో ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, ఉపాధి హామీ, వెలుగు కార్యాలయాలున్నాయి. ఆయా కార్యాలయాల్లో వివిధ పనుల కోసం నిత్యం వందల మంది వచ్చి వెళ్తుంటారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో తహసీల్దార్ కార్యాలయం అటెండర్ ఒకరు ఎంపీడీవో కార్యాలయంలోనికి వెళ్తున్న నాగుపామును చూసి కేకలు వేయడంతో అక్కడికి ప్రజలు అధికారులు చేరుకున్నారు. పాము మండల పరిషత్ కార్యాలయం పక్కనే ఉన్న మరుగుదొడ్డి సమీపంలోనికి వెళ్లడంతో పాములు పట్టే వారిని పిలిపించి పట్టుకున్నారు. కాంప్లెక్స్ పరిధిలోని బయట విద్యుత్ దీపాలు లేకపోవడంతో ఇలాంటి విషసర్పాలు ఎన్ని ఉన్నాయో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలకు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్

సత్తుపల్లి రూరల్: మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పని సరిగా పిల్లలకు వేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ అన్నారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను వేయాలని సూచించారు. పాఠశాలలు, గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులకు ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించి, వ్యాక్సిన్ ప్రయోజనాన్ని వివరించాలన్నారు. ఈ నెల 17నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని ఐదు వారాల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీసీవో డాక్టర్ రాంబాబు, వైద్యులు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

పెనుబల్లిలో.. మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వినియోగించాల్సిన విధానంపై అంగన్‌వాడీ టీచర్లకు లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శాంతారాణి సోమవారం అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు వ్యాక్సిన్ ఏ వయస్సు పిల్లలకు వేయాలి, ఎలా వేయాలో వివరించారు. మండలంలో 13,643మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, ముత్తమ్మ, అంగన్‌వాడీ టీచర్లు,హెచ్‌ఈవో అశోక్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రకాశరావు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

వేంసూరు: వేంసూరులో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పంపిణీ చేశారు. వేంసూరు స్త్రీ శక్తి భవనంలో జరిగిన కార్యక్రమంలో 33 మందికి చెక్కులను, ముగ్గురు ముస్లిం లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు, ఏపీవో సూరయ్య, టీడీపీ,టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే

రైతు కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ

కల్లూరు: కల్లూరులోని కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచి కార్యాలయంలో సోమవారం రైతు కుటుంబానికి బీమా చెక్కును అందజేసారు. ఇటీవల చెన్నూరు సహకార సంఘం పరిధిలో సభ్యుడిగా ఉన్న రైతు బోడేపూడి వెంకటరావు మృతి చెందగా అతని భార్య పద్మకు రూ.50 వేల బీమా చెక్కును బ్యాంక్ మేనేజర్ సౌజన్య, సహకార సంఘ అధ్యక్షుడు కాటమనేని వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఈవో కృష్ణారావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కోటమైసమ్మ దేవాలయంలో బోనాల వేడుక

తల్లాడ: మండల కేంద్రమైన తల్లాడలోని కోటమైసమ్మ దేవాలయంలో ఆదివారం రాత్రి బోనాల వేడుక ఘనంగా జరిగింది. ఆలయ అర్చకుడు కంచల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం తొలి ఆదివారం సందర్భంగా అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు.ట

ఒలింపియాడ్ పోటీల్లో సృజన విద్యార్థికి ఏడో ర్యాంకు

మధిర: శాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ పోటీల్లో స్థానిక సృజన చైతన్య పాఠశాల విద్యార్థిని వై.గాయత్రి రాష్ట్రస్థాయిలో ఏడోర్యాంకు సాధించింది. నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతులమీదుగా గోల్డ్‌మెడల్‌ను విద్యార్థిని అందుకుంది. కరస్పాండెంట్ గురం శ్రీకాంత్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, శివ, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే ఇవ్వాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బ్రాహ్మణులు

బోనకల్: మండలంలో బ్రాహ్మణ సమాఖ్య సభ్యులకు ప్రభుత్వం కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే ఇవ్వాలని సోమవారం ఆ సంఘ సభ్యులు తహసీల్దార్ జి.సుదర్శన్ రావుకు వినతిపత్రాన్ని అందజేసారు.ఈ నెల 23న బ్రాహ్మణ, నియోగి, వైష్ణవ, పురోహిత, అర్చకత్వం చేసే వారు బ్రాహ్మణ సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం వర్తింప చేయనున్న సంక్షేమ పథకాలకు తహసీల్దార్ చే ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉన్నందున సకాలంలో వాటిని ఇచ్చేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, మల్లికార్జున రామలింగేశ్వర శర్మ, రమణ, ప్రసాద్‌శర్మ పాల్గొన్నారు.

మెడిసిన్‌లో సీటు సాధించిన గిరిజన విద్యార్థి



వంశీకృష్ణ

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి బాణోతు వంశీకృష్ణ మెడిసిన్‌లో 3000ర్యాంకు సాధించాడు. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కళాశాలలో సీటును కేటాయించారు. విద్యార్థి తండ్రి తులసీదాస్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. చిన్నప్పటి నుండే చదువులో ప్రతిభ చూపేవాడని మండలంలో గిరిజన విద్యార్థికి మెడికల్ సీటు రావడం ఇదేతొలిసారి అని ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థికి మెడిసిన్ సీటు రావడం పట్ల గిరిజన సంఘ నాయకులు గుగులోతు పంతు, బాణోతు నాగేశ్వరావు, శ్రీను, గోపి, నెహ్రు, స్వామి, యూటీఎఫ్ నాయకులు గుగులోతు రామకృష్ణ, యనమద్ది శ్రీను, వల్లంకొండ రాంబాబు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

గ్రామాలలో మురికి గుంతలలో తిమోపాసు స్ప్రే

చింతకాని: గ్రామాలలో మురికి గుంతలలో దోమలు వృద్ధి చెందకుండ నివారించేందుకు తిమోపాసు స్ప్రే చేస్తున్నట్లు స్థానిక ఈవోఆర్డీ రామయ్య తెలిపారు. మండల కేంద్రమైన చింతకాని శివారు నర్సింహాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రోడ్లకు ఇరువ్కుల మురికి నీళ్లు, నివాసాల మధ్య నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందకుండ సోమవారం తిమోపాసు అనే మందును స్ప్రే చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో తిమోపాసు స్ప్రే చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పహాణీలో తప్పులను సరి చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కొణిజర్ల: మీసేవ పహణిలో రైతుల పేర్లు తప్పులతడకలుగా వస్తున్నాయని, అలా రాకుండ కంప్యూటర్ పహణిలో అసలు రైతులు వచ్చేలా సరిచేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ సాంబశివరావుకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. రైతుల పేర్లు 1బిలో వచ్చేలా చూసి రైతులు ఇబ్బందులు పడకుండ చూడాలని కోరారు.

వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణ, జిల్లా నాయకులు భూక్య వీరభద్రం, ప్రతాపనేని లక్ష్మయ్య, రోషన్‌బేగ్, గిరిబాబు, అఫ్జల్, సత్య నారాయణ, హరిచంద్ పాల్గొన్నారు.

బైపాస్ కోసం ఎంపీకి వినతి

హైదరాబాద్‌లో ఎంపీని కలిసి వివరించిన కల్లూరు ప్రముఖులు



ఎంపీ పొంగులేటితో మాట్లాడుతున్న కలిసిన కల్లూరు వ్యాపారులు

కల్లూరు: ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు జాతీయ రహదారి మంజూరైనందున కల్లూరు ప్రాంతం మీదుగా బైపాస్ నిర్మించాలని కల్లూరుకు చెందిన పలువురు వ్యాపారులు, భవన యజమానులు హైదరాబాద్‌లో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. సోమవారం ఉదయం ఎంపీ పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయన్ను కలుసుకొని జాతీయ రహదారి నిర్మాణంతో కల్లూరు ప్రాంత వాసులకు జరగనున్న నష్టం గురించి వివరించారు. కల్లూరు పట్టణంలోని రాష్ట్రీయ రహదారి ఇరువైపులా ప్రస్తుతం 100 అడుగుల వరకు విస్తరించి ఉంది. జాతీయరహదారి నిర్మాణం ప్రస్తుత రహదారికి ఇరువైపులా 200 అడుగుల వరకు నిర్మాణం జరగనున్నది. దీంతో కల్లూరు పట్టణంలో ఈ రహదారి పొడవునా ఇరువైపులా గల భవనాలు కోల్పోయి, ఎంతోమంది వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు కోల్పోతారు. జాతీయ హైవే అథారిటీ ఇబందనల ప్రకారం 200 అడుగుల వరకు ఇరువైపులా విస్తరణ జరిగితే కల్లూరు పట్టణ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఎంపీ పొంగులేటికి తెలియచేశారు. కల్లూరు పట్టణంలో భవనాలు కోల్పోకుండా ప్రత్యామ్నాయంగా పాయకూరు స్టేజి నుంచి తిరువూరు క్రాస్‌రోడ్డు వరకు బైపాస్ నిర్మించాల్సిన అవసరముందని వారు ఎంపీకి తెలియచేశారు. స్పందించిన ఎంపీ పొంగులేటి కల్లూరులో బైపాస్ నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో స్థానిక ప్రముఖులు నంబునూరి వెంకటేశ్వరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, మోటమర్రి వేణు, పెద వీరభద్రం పాల్గొన్నారు.

రహదారులపై గుంతలు.. పొంచి ఉన్న ప్రమాదాలు



కల్లూరు రాష్ట్రీయ రహదారి పై గుంతలు ఏర్పడిన దృశ్యం



యజ్ఞనారాయణపురం వద్ద గుంతలు

కల్లూరు: కల్లూరు పట్టణంలో రాష్ట్రీయ రహదారిపై బీటీ లేచిపోయి గతుకుల మయంగా మారింది. స్థానికంగా ఖాన్‌ఖాన్‌పేట గ్రామం నుంచి ఎన్నెస్పీ క్యాంపు మధ్యన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందో అని అర్థం కాని పరిస్థితి. గుత్తేదారులు వేసిన బీటీ నాణ్యత లేనందున ఈ పరిస్థితి వచ్చింది. మండలంలోని పలు గ్రామాల్లో ఆర్ ఎండ్‌బీ శాఖ పరిధిలో పలు గ్రామాలకు అనుసంధానంగా 115 కిలోమీటర్ల వరకు బీటీ రహదారి విస్తరించి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని బీటీ రహదారులు పలు చోట్ల మరమ్మతులు జరగకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. అందుకు నిదర్శనంగా మండలంలోని యజ్ఞనారాయణ పురం, పాయకూరు, ముచ్చవరం, లోకవరం, బత్తినపల్లి, కప్పలబంధం, గ్రామాల్లో రహదారుల పరిస్థితి ఇలానే ఉంది. రాత్రి సమయంలో ఈ రహదారులపై ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురౌవుతున్నారు. సీఎం కేసీఆర్ బీటీ రహదారులపై గుంతలు కనిపించకూడదని వాటిని పూడ్చివేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆర్అండ్‌బీ జేఈ శంకర్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా రహదారులపై ఏర్పడిన గుంతలు పూడ్చుతామన్నారు.

బాలల సైన్సు కాంగ్రెస్ కరదీపిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ శిక్షణ కరదీపికను సోమవారం డీఈవో కార్యాలయంలో డీఈవో విజయలక్ష్మీబాయి ఆవిష్కరించారు. ఈ నెల 8, 9 తేదీలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. 8వ తేదీన మధిర డివిజన్, 9న ఖమ్మం డివిజన్ ఉపాధ్యాయులకు ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9440450143లో సంప్రదించాలన్నారు.

వివాహిత అదృశ్యం, కేసు నమోదు

క్రైం: వివాహిత అదృశ్యమైన ఘటనపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని సరిత క్లినిక్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఈనెల 28న పిల్లలను ట్యూషన్‌కు పంపించి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దహనకాండగదులకు శంకుస్థాన

కారేపల్లి: మండల కేంద్రంలోని శ్మశానవాటికలో రూ. ఎనిమిది లక్షలవ్యయంతో నిర్మాణలు చేపట్టనున్న పనులకు సోమవారం సర్పంచ్ మండెపుడి రాణి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్మశానవాటికలో పహరి, రెండు దహనకాండ గదులు, మరుగుదొడ్లు, నిర్మాణలు చేస్తామన్నారు. పంచాయతీ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు రాణి తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, ఉపసర్పంచ్‌మధు, గ్రామస్థులు మండెపుడి శ్రీనివాస్‌రావు, తురక నారాయణ, దుద్దినపుడి కొండల్‌రావు, మలేష్, రాంబాబు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలి

కొణిజర్ల: ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డు నిర్మించుకొని మోడల్‌గ్రామంగా పేరు తెచ్చుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సాంబశివరావు తెలిపారు. మండల పరిధిలోని సాలెబంజర పంచాయతీ క్రాంతినగర్‌లో సోమవారం 66 మరుగుదొడ్లకు నిర్మాణం చేపట్టారు. సర్పంచ్ పోగుల నాగమణి శంకుస్థాపన చేశారు. తహసీల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రత కోసం గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలన్నారు. క్రాంతినగర్‌ను మరుగుదొడ్డిలేని ఇళ్లులేని విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్ర, గ్రామదీపిక దేవేందర్, నాయకులు పోగులశ్రీను, వీరన్న, భద్రు పాల్గొన్నారు.

ఐటీఐ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్: ఐటీఐ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నగరంలో ప్రారంభమయ్యాయి. నగరంలో మూడుకేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఐటీఐ కేంద్రంలో ఉదయం 15మంది విద్యార్థులకు ఏడుగురు హాజరయ్యారు. ఎనిమిది మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 94మంది విద్యార్థులకు 83మంది హాజరైనట్లు కన్వీనర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ పరీక్షలను జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత పర్యవేక్షించారు.

ఒడిషా టు ముంబై వయా ఖమ్మం

రైల్లో గంజాయి అక్రమరవాణా

14కిలోల సరకు పట్టివేత

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అడ్డాగా దందా..

ఖమ్మం క్రైం: ఖమ్మం మీదుగా ఒడిషా నుంచి ముంబైకి రైలు ద్వారా గం జాయి అక్రమ రవాణా సాగుతోంది.. సోమవారం భారీ సంఖ్యలో పట్టుబడిన గంజాయి గత ఎంతోకాలంగా సాగుతున్న ఈ స్మగ్లింగ్‌కు అద్దంపడుతోంది.. పద్నాలుగు కిలోల గంజాయి ఒక్కసారిగా పట్టుబడటం సంచలనంగా మారింది.. రైల్వే పోలీసులు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నుంచి ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల రాష్ట్రాన్ని కుదిపేసిన డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో రైల్వే పోలీసులు గంజాయి వంటి మత్తుపదార్థాల రవాణాపై కూడా నజర్ పెంచటంతో వరుసగా గంజాయి అక్రమ రవాణా బాగోతాలు బయట పడుతున్నాయి. ఈనెల 21వతేదీ నుంచి ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ దాడుల ఫలితంగా వరంగల్ రైల్వే డివిజన్‌లో వరుసగా గంజాయి అక్రమ రవాణా వెలుగు చూడటం విశేషం. ఇవన్నీ కూడా ఒరిస్సా ప్రాంతం నుంచి ముంబయి వైపు వెళుతున్న రైళ్లలోనే వెలుగు చూడటం గమనార్హం.. ఇంతకు ముందు వరంగల్, కాజీపేటల్లో రైలు బోగీల్లో గంజాయి అక్రమ రవాణా బయటపడగా సోమవారం ఖమ్మంలో పట్టుకు న్నదే అత్యధికం.. గంజాయి స్మగ్లింగ్‌కు రైళ్లు అనువుగా ఎంచుకుంటు న్నారన్న సమాచారం మేరకు రైల్వే పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు.. ఇందు కోసం సంబంధిత స్టేషన్ల పరిధిలోని ఎస్‌ఐ తదితర సిబ్బందిని టీంగా ఏర్పాటుచేసి ప్రతీబోగీని తనిఖీచేస్తు న్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జీఆర్‌పీ సిబ్బంది విజయవాడ నుండి ఖమ్మం వరకు తనిఖీచేస్తుండగా డోర్నకల్ సిబ్బంది ఖమ్మం నుంచి డోర్నకల్ వరకు, వరంగల్ సిబ్బంది డోర్నకల్ నుంచి వరంగల్ వరకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజయవాడ నుంచి తనిఖీచేస్తూ వస్తున్న ఖమ్మం రైల్వే పోలీసులు సోమ వారం తెల్లవారుఝామున మధిరస్టేషన్ దాటిన తరువాత ఎస్9 కోచ్‌లో అనుమానిత ట్రావెలర్ బ్యాగును గుర్తించి స్వాధీనం చేసుకోవటంతో భారీసంఖ్యలో గంజాయి అక్రమరవాణా బయటపడింది.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అడ్డాగా...

మత్తుపదార్థాన్ని తరలించేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అనువుగా ఉండటంతో స్మగ్లర్లు రాజమార్గంలో గంజా యిని తరలిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన ఒరిస్సా భువనేశ్వర్, బరంపురం, విశాఖ మన్యం ప్రాంతాల్లో అక్రమంగా సాగుచేస్తున్న గంజాయిని రవాణా చేసేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అనువుగా మారింది.. గంజాయి వినియోగం ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, ముంబయి తదితర మెట్రో నగరాల్లో అధికంగా ఉండటంతో ఒరిస్సా, విశాఖ ప్రాంతాల నుంచి ఎగుమతి అవుతోంది.. ఏజెన్సీ ప్రాంతాల్లో కిలోగంజాయిని వెయ్యి పదిహేను వందల చొప్పున కొనుగోలుచేసి స్మగ్లర్లు ముంబయి తదితర డిమాండ్ ప్రాంతాల్లో కిలోరూ.10వేల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.. గంజాయిని నేరుగా వ్యక్తులు రవాణా చేయకుండా దానిని ట్రావెలర్ బ్యాగులు, తదితర లగేజీల్లో ఎవరికి అనుమానంరాని విధంగా ప్యాక్ చేసి రిజర్వు భోగీల్లోకి చేరుస్తారు.. కోచ్‌లలోని సీట్ల కింద ఈ బ్యాగులను అమరుస్తారు.. భోగీల్లోని ప్రయాణికులు ఎవరికి వారు ఆబ్యాగ్ ఎదుటి వాళ్లదో ఇంకె వరిదో అని భావిస్తుంటారు. అలా గమ్యస్థానం వరకు ప్రయాణిస్తుంది.. ఈ బ్యాగును రైలు బోగీలో చేర్చిన వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకోవాల్సిన వారికి ఆవివరాలను ఫోన్ ద్వారా చేరవేస్తారు.. లేదా వారే పక్క బోగీల్లో ప్రయాణిస్తూ ఎప్పటికప్పుడు బోగీలోతాము ఉంచిన బ్యాగును గమనిస్తుంటారు. ఖమ్మంలో బయటపడిన గంజాయి రవాణాలో సైతం ఇదే ఫార్ములా అనుసరించి ఉంటారని రైల్వే పోలీసులు అంచనావేస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఖమ్మం రైల్వే పోలీసులు

తిరుమలాయపాలెంలో

మరో రెండుకిలోల పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్

తిరుమలాయపాలెం: వివిధప్రాంతాలకు అక్రమంగా రవాణ చేసేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను తిరుమలాయపాలెం పోలీసులు అరెస్టుచేసి సోమవారం కోర్టుకు రిమాండ్‌కు చేశారు. వివరాలను తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో రూరల్ ఏసీపీ కె.సురేష్‌కుమార్ విలేకరులకు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన ఎస్‌కె నూర్ మహబాద్‌జిల్లా మరిపెడ బంగ్లాలో పదేళ్లనుంచి వస్త్రవ్యాపారం చేస్తున్నాడు. నూర్‌కు గంజాయి తాగేఅలవాటు ఉంది. ఇతనికి మహబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి పంచాయతి శివారు కొత్తూరు గ్రామానికి చెందిన జాటోతు తులిశ్యతో పరిచయం ఏర్పడింది. వీరిద్దరు కలిసి ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గూడూరు ఏరియాలో గంజాయిని తక్కువ డబ్బులకు కొనుగోలుచేసి ఖమ్మంలోని వ్యక్తులకు విక్రయించేవారు. ఈనెల 30న సుబ్లేడుక్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం వెళుతూ అనుకోకుండా పోలీసు లకు చిక్కారు. విచారణ అనంతరం వారినుంచి రెండుకేజీల రెండు వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏసీపీ వివరించారు. ఈసమావేశంలో కూసుమంచి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, ఏఎస్‌ఐ వెంకటాచారి, సిబ్బంది చిరంజీవి, రత్నం, మైసయ్య, హమీద్, శ్రీను పాల్గొన్నారు.

నకిలీపాస్ పుస్తకాలపై

స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు

- సమగ్ర విచారణ నిర్వహించాలి
- పోలీస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష



సమీక్షకు హాజరైన అధికారులు

ఖమ్మం కలెక్టరేట్: సత్తుపల్లి నియోజకవర్గంలో నకిలీ పాస్ పుస్తకాలతో రుణాలు పొందిన అవకవతకలకు పాల్పడిన సంఘటనపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ నిర్వహించి వాస్తవ దోషులను వెలికితీయాలని ఆయన ఆదేశించారు. సోమవారం స్పెషల్ బ్రాంచి కాన్ఫరెన్స్ హాల్లో సత్తుపల్లి నియోజకవర్గం పోలీస్ అధికారులు , మండల తహసీల్దార్లు, టాస్క్‌ఫోర్స్ బృందాలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లతో ముం దుగా వివరాలను సేకరించారు. ఆ తర్వాత నకిలీ పాస్ పుస్తకా లతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారన్న నేపథ్యంలో నకిలీ దందాలో ఎవరి పాత్ర ఎంత మేరకు ఉందో తేల్చేందుకు టాస్క్‌ఫోర్సు బృందానికి, సత్తుపల్లి సీఐ ఆంజనేయులకు బాధ్యతలను అప్పగించారు. సత్తుపల్లి వెళ్లి వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు తయారీ గ్యాంగ్‌లపై దందాలపై నిఘూడ నిఘా వేయాలని ఆదేశించారు.

పోలీస్‌కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ చట్టవ్యతిరేఖ చర్యలను ముందస్తుగానే పసిగట్టి సమాచారం సేకరిం చడం, అనంతరం దాడులుచేసి నివారించడం స్పెషల్ ఆపరే షన్ టీం బాధ్యత లని ఆయన తెలిపారు. ఇటీవలె కాలంలో కొందరు ఆక్రమార్జనే ధ్యేయంగా అడ్డదారిల సోమ్ముచేసుకు నేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సీపీ హెచ్చరించారు. నకిలీ పాస్‌పుస్తకాల కేసులో పూర్తిస్థాయి సమాచారాన్ని త్వరలో సేకరిస్తామని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో పాటు, సీఐలు సారంగపాణి, శ్రీనివాసరెడ్డి, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో ఉద్యోగుల

చేతివాటం

- అక్రమార్కుల చేతికి పాస్ పుస్తకాలు
- వెలుగులోకి వస్తున్న కొత్త కోణం..
- రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా అధికారుల సమావేశం
- కేసు పురోగతిపై సమీక్ష

సత్తుపల్లి: సంచలనం కలిగించిన నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలు పెట్టి ఐవోబీలో రుణాలు పొందిన వ్యవహరంలో రెవెన్యూ సిబ్బంది చేతి వాటం కారణంగానే పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి చేరినట్లు కొత్తగా వెలుగులోకి వస్తోంది. రెవెన్యూలో కొందరు క్రింది స్థాయి సిబ్బంది పాస్‌పుస్తకాలను అక్రమార్కులకు అమ్ముకున్న కారణంగానే కొన్ని పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి చేరాయని అంటున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు సత్తుపల్లి శాఖలో అక్రమంగా నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి పెద్ద మొత్తంలో రుణాలు పొందిన కేసు విచారణ సందర్భంగా రోజుకో ఆసక్తి కరమైన అంశం వెలుగులోకి వస్తోంది. ఈ క్రమంలో ఐవోబీలు దొరికిన డాక్యుమెంట్లు పరిశీలన సందర్భంగా కొన్ని అక్రమార్కులు స్వంతంగా ముద్రించుకున్నట్లు వెల్లడి కాగా మరి కొన్ని అసలు పాస్‌పుస్తకాలను చేజిక్కించుకొని వాటిలో వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, ఆర్డీవో సంతకాలు ఫోర్జరీచేసి తయారుచేసుకున్నారు. వీటిని బ్యాంకుల్లో పెట్టి పంట రుణాలు పొందారు. దీంతో రెవెన్యూ శాఖలో కిందిస్థాయి సిబ్బంది పాత్రమే అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పని చేసి మృతి చెందిన ఒక వీఆర్వో పెద్దమొత్తంతో పాస్‌పుస్తకాలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించటంతో అక్కడ పాస్‌పుస్తకాలు దుర్వినియోగం అయినట్లు చెపుతున్నారు. ఇక సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో కూడా కొందరు వ్యక్తులు అసలు పాస్‌పుస్తకాలను బయటికి ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటన్నింటినీ విచారణ సందర్భంగా అధికారులు పరిగణలోకి తీసుకుంటున్నారు. దీనితో పాటు పాస్‌పుస్తకాలు అక్రమార్కులకు ఎలా చేరాయనే విషయంపై ప్రత్యేకంగా రెవెన్యూ శాఖా పరమైన విచారణ జరపాలని జిల్లాఅధికారులు నిర్ణయం తీసుకోనున్నారని అంటున్నారు. పాస్‌పుస్తకాలు ప్రైవేటు వ్యక్తులకు చేరిన విషయంపై స్వంత శాఖలో ఎవరికైనా సంబంధం ఉంటే చర్యలు కూడా తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

కొనసాగుతున్న దర్యాప్తు..

అక్రమ రుణాల కేసు అధికారులు చాలెంజ్‌గా తీసుకొని దర్యాప్తును ము మ్మరం చేసారు. ఈ క్రమంలో ముష్టిబండకు చెందిన ఒక ప్రధాన వ్యక్తిని పో లీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. స్టాంపులు తయా రుచేసే వ్యక్తిని కూడా సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో బ్యాంకు అధికారులకు, రుణ గ్రహీతలకు మధ్య దళారులుగా పనిచేసిన అన్ని స్టేజిల్లోని వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. మీసేవా పహణీలు సృష్టించిన వారు, స్టాంపులు చేసిన వారు, నోడ్యూస్ ఇచ్చే వారు, పాస్‌పుస్తకాలు ముద్రించిన వారు, పాస్‌పుస్తకాల పై ఫోర్జరీ సంతకాలు చేసిన వారు ఇలా ఒక్కో రకంగా నిందితులు ఉండ టం తో దాదాపు వారందరిని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసు విచారణ దాదాపు ఒక కొలిక్కి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

కమిషనర్, కలెక్టర్ సమీక్ష..

అక్రమ రుణాల కేసు పురుగతిని ఖమ్మం పోలీసు కమీషనర్, కలెక్టర్‌లు సోమవారం ఖమ్మంలో సమీక్షించినట్లు తెలిసింది. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట తహసీల్దార్‌లు దొడ్డే పుల్లయ్య, శ్రీనివాస్, ఎన్‌టి.ప్రకాశరావు, భద్రకాళిలతో పాటు కల్లూరు ఏసీపీ బల్లా రాజే ష్, సత్తుపల్లి సీఐ రాజేంద్ర ప్రసాద్‌లను పిలిపించి కేసు పురోగతిని సమీక్షించారు. ఈ సంద్భంగా ప్రత్యేక విచారణ బృందం నియమకాన్ని వారు వెల్లడించి రెవెన్యూ అధికారుల సహకారంతో కేసు పరిధిని అవసరమైతే విస్తరించి విచారించాలని ఆదేశించారు. పాస్‌పుస్తకాలు అక్రమార్కుల చేతికి ఎలా చిక్కాయనే అనుమానాన్ని కూడా జిల్లా అధికారులు ఈ సందర్భంగా వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలోని పాస్‌పుస్తకాలు పక్క జిల్లా నుంచి వచ్చాయని, కొందరు అక్రమంగా పాస్‌పుస్తకాలు ముద్రించుకున్నారని, రద్దుచేసిన పాస్‌పుస్తకాలన కొందరు వినియోగించుకున్నారని తహసీల్దార్‌లు ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చుకున్నట్లు తెలిసింది.

ముందేచెప్పిన 'ఆంధ్రజ్యోతి'..

ఈ కేసు విచారణకు ప్రత్యేకంగా అధికారులను ప్రభుత్వం నియమించబోతోందని ఆదివారం ఆంధ్రజ్యోతి ముందుగానే కథనం ప్రచురించిన విషయం విదితమే. కేసు పరిధి రోజు రోజుకూ విస్తరిస్తూండటంతో పాటు స్థానిక పోలీసులకు అధికారులకు పనిభారం పెరగటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసు సంచలనంగా మారటంతో ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ కేసులో నిందితులు వేర్వే స్టేజీల్లో ఉండటంతో నిందితుల సంఖ్య కూడా పెరుగుతోంది. వారిని విచారింటం, అవసరమైతే నిందితులు ఎక్కడెక్కడ ఉన్నారో వారిని పట్టుకోవటం, అవసరమైన సాక్ష్యాలు సేకరించటం లాంటి బాధ్యతలు పెరుగుతూండటంతో ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించారు. వాస్తవానికి ప్రత్యేక బృందాన్ని నియమించాలని శనివారమే ప్రభుత్వం భావించినప్పటికీ సమర్థులైన అధికారుల కోసం ఉన్నతాధికారులు పరిశీలించి నియామకం చేసినట్లు తెలిసింది. ప్రత్యేక అధికారులు మంగళవారం నుంచి తమ విధులను ప్రారంభించనున్నారు.

కల్తీ కార్ఖానా..!

'నకిలీ'లకు నెలవుగా మారిన జిల్లా ● కోల్డ్‌స్టోరేజీల్లో కల్తీ మిర్చి విత్తనాలు..?

● ఖమ్మం నుంచి గుంటూరుకు తరలింపు ● అక్కడే ప్యాకింగ్.. ఆ తర్వాత ఇతర ప్రాంతాలకు

● కల్తీకారం, అల్లం కూడా ఇక్కడినుంచే..

(ఖమ్మం ఆంధ్రజ్యోతి)

కల్తీకి కాదేది అనర్హం అన్నట్టుగా తయారైంది జిల్లాలో పరిస్థితి.. రోజుకో కల్తీ వ్యవహారం తెరపైకి వస్తుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఇన్నాళ్లు తినే వస్తువులలోనే కల్తీ జరుగుతున్నట్టుగా గుర్తించగా ప్రస్తుతం అది విత్తనాలకు కూడా పాకింది. నకిలీ విత్తనాలకు జిల్లా నెలవుగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు కోల్డ్‌స్టోరేజీలు ఆయా కల్తీ విత్తనాలకు కేంద్రంగా మారినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు సైతం జిల్లా నుంచే నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది.

గతేడాది జిల్లాలో సుమారు 20వేల ఎకరాల్లో మిర్చిపంట నష్టం..

గతంలో కల్తీ కారానికి జిల్లా కేంద్ర బిందువు కాగా ఇటీవల కాలంలో బ్లీచింగ్ పౌడర్, వాషింగ్ పౌడర్, పేపర్ సిగరెట్లు, వాషింగ్ సోడా, నకిలీ నువ్వుల నూనె, పూజాసామగ్రి, ఇంగువ, సాంబ్రాణీ తయారీ కేంద్రంపై దాడులు చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు కల్తీ కేంద్రాల గుట్టు రట్టు చేశారు. ఈ నేపథ్యంలో నకిలీ మిర్చి విత్తనాలకు సైతం జిల్లా నెలవుగా మారిందన్న వార్తలు వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి తరలించిన మిర్చి విత్తనాలనే మళ్లీ ప్యాకింగ్ చేసి పలు కంపెనీల పేరుతో జిల్లా రైతులకే అమ్మడంతోపాటు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు సమాచారం. గతంలోనూ కల్తీకారానికి జిల్లా అడ్డాగా మారగా అందుకు కూడా కోల్డ్‌స్టోరేజీలే కేంద్రంగా మారాయి.

విత్తనాల తయారీ ఇలా...

ముదిగొండ మండలంలో ఉన్న చైనా ఫ్యాక్టరీగా పిలువబడే మిల్లులో మిరపకాయల నుంచి రంగు, నూనెను వేరు చేసే మిల్లు ఉంది. అలా వేరుచేసిన అనంతరం విత్తనాలు, మిర్చి పిప్పి బయటకు వస్తాయి. ఆ వ్యర్థాలను నిబంధనల ప్రకారం కాల్చడం కానీ పూడ్చడం కానీ చేయాల్సి ఉంటుంది. కానీ వీటిని కల్తీకి వినియోగిస్తున్నట్లు సమాచారం. గతంలో మిర్చి పిప్పితో కల్తీకారం తయారు చేసినట్టుగానే నకిలీ మిర్చి విత్తనాలను తయారుచేస్తున్నట్టు ఇటీవల అధికారుల దృష్టికి వెళ్లినట్టు తెలిసింది. ఇక్కడి నుంచి మిర్చి విత్తనాలను బస్తాలలో సేకరించే వ్యాపారులు వాటిని లారీల ద్వారా మధిర తదితర సరిహద్దు ప్రాంతాల నుంచి గుంటూరుకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. అక్కడ ప్యాకింగ్ చేసి కల్తీ విత్తనాలను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నట్లు సమాచారం.

కోల్డ్‌స్టోరేజీలే కేంద్రాలుగా దందా..?

ఫ్యాక్టరీ నుంచి వచ్చిన వ్యర్థాలను కొందరు బయో పవర్ ప్లాంట్‌కు ఉపయోగిస్తామని చెబుతూ టన్ను రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు కొనుగోలు చేసి పిప్పిని గతంలో కల్తీకారం తయారీకి వాడేవారు. అలా కొనుగోలు చేసిన వ్యర్థాలలో మిర్చి విత్తనాలను, పిప్పిని వేర్వేరుగా బస్తాలలో నింపేవారు. అలా నింపిన బస్తాలను కొద్దిరోజుల పాటు కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ ఉంచి.. అక్కడి నుంచి సమయం దొరికినప్పుడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన మధిర గుండా, విజయవాడ మీదుగా గుంటూరుకు తరలిస్తున్నట్టు సమాచారం. అలా జిల్లాలోని పలు కోల్డ్‌స్టోరేజీల్లో విత్తనాల నిల్వలు ఉన్నట్టు తెలుస్తోంది. కాగా కొందరు అధికారులు కల్తీకారానికి సంబంధించి కోల్డ్‌స్టోరేజీల్లో తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు వారి కంటపడినా అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో కల్తీవ్యాపారులు మరింత రెచ్చిపోతున్నట్టు సమాచారం.

గుంటూరు నుంచి ఇతర రాష్ట్రాలకు...

ఖమ్మం జిల్లా నుంచి గుంటూరుకు తరలించిన విత్తనాలను ఎలాంటి ప్రమాణాలు లేకుండా కేవలం తాలు వేరు చేసి ప్యాకింగ్ చేస్తున్నారు. అలా ప్యాకింగ్ చేసిన విత్తనాలను తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ, వరంగల్, మరికొన్ని జిల్లాలతోపాటుగా ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఢిల్లీ కూడా తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ కేవలం టన్ను రూ.3వేలతో కొనుగోలు చేసిన కల్తీ వ్యాపారులు కేజీ విత్తనాలకు రూ.400 వరకు

'అంగన్‌వాడీ' కష్టాలు

గదులు లేక చెట్లకిందనే చిన్నారులు

సౌకర్యాలు కల్పించకుండా అస్తవ్యస్త నిర్వహణ

ఇబ్బందులు పడుతున్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు



ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో అంగన్‌వాడీ వంటచేస్తున్న దృశ్యం

ఖమ్మం కమాన్‌బజార్: పాఠశాలల్లో నిర్వహిస్తున్న అంగాన్‌వాడీ కేంద్రాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. గదులులేక చెట్లకిందే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకే గదిలో వంట, చిన్నారులకు బోధన, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తు న్నా రు. ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఇష్టానుసారంగా కేంద్రాలను మార్చడాన్ని పలువురు అంగాన్‌వాడీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ విద్యను భలోపేతం చేసేం దుకు హాజరుశాతం పెంచలనే ఉద్ధేశంతో ప్రభుత్వ అంగాన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల్లో నిర్విహించాలని ఆదేశించింది. దాంతో అధికారులు అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న అంగాన్ వాడీలను ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు తరలించారు. కానీ చాలా ప్రాంతాల్లో చిన్నారులు ఇరుకు గదుల్లో ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్లించుకోవటంలేదని పలువురు అంగాన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే 267 అంగాన్‌వాడీ కేంద్రాలను ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు.

ప్రమాదపుటంచున నిర్వాహణ...

అంగాన్‌వాడీ కేంద్రానికి సొంత భవనమైనా అద్దె భవనమైనా రెండు గదులతో పాటె వరండా ఉండాలి. వంట చేయటానికి పౌష్టికాహారం సరుకులు నిల్వ ఉంచటానికి ప్రత్యేకంగా గది ఉంటుంది. కానీ ప్రస్తుతం పాఠశాలల్లో నిర్వహిస్తున్న అంగాన్‌వాడీ కేంద్రాలు ప్రమాదపుటంచున నిర్వహిస్తున్నారు. ఒకేగదిలో చిన్నరులతో పాటు వంట కూడా అక్కడే చేయటంతో ఏదైనా ప్రమదం జరిగితే పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. చిన్నారులకు విద్యాబుద్దులు నేర్పించాలన్నా, గర్భిణులు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలన్నా ఇబ్బంది పడుతున్నామని పలువురు అంగాన్‌వాడీలు వాపోతున్నారు.

దూరమవుతున్న పౌష్టికాహారం..

పాఠశాలల్లో అంగాన్‌వాడీ కేంద్రాలను నిర్వహించటంతో గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. చాలా గ్రామాల్లో పాఠశాలలు ఊరికి దూరంగా ఉంటున్నాయి. దీంతో లబ్ధిదారులు పౌష్టికాహారం కోసం కేంద్రాలకు రాలేకపోతున్నారు. పౌష్టికాహారం ప్రధానమే అయినా ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా దూరంగా ఉన్న కేంద్రాలకు వెళ్లలేకపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగాన్‌వాడీలకు సౌకర్యాలు కల్పించి, అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.

427 పంచాయతీలు.. 957 హ్యాబిటేషన్లలో

నేడు మొక్కల పండుగ

● జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్ వెల్లడి



జడ్పీ సీఈవో నాగేశ్

ఖమ్మం కలెక్టరేట్: 427 పంచాయతీలు... 957 హ్యాబిటేషన్లలో నేడు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా మెక్కల పండుగ నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో మారుపాక నాగేశ్ తెలిపా రు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాల్లోనూ ఇండ్లల్లోనూ.. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నేడు సామూహికంగా హరితహారం కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికోసం ఇంటింటికీ పండ్ల మొక్కలు, టేకుమెక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వాటిని ఇళ్లలో నాటే విధంగా చర్యలు తీసుకున్న ట్లు చెప్పారు. దీనికోసం ఎంపీడీవోలు, పం చాయతీ అధికారులు పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఆలోచించి మొక్కలు నాటడం వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని కోరారు. భవిష్యత్ తరాలకు మొక్కల ఆవశ్యకతను వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని అన్ని మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని ఆయన కోరారు.

12న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఖమ్మం కలెక్టరేట్: ఆగస్టు 12న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జడ్పీలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి (సీఈవో) మారుపాక నాగేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అధ్యక్షతన నిర్వహించే ఈ సమావశానికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల జడ్పీటీసీ సభ్యులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, సమగ్ర నివేధికలతో హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

'ఈనామ్' అమలుకు సహకరించండి

ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ



చాంబర్ ప్రతినిధులతో మాట్లాడుతు్న ఏఎంసీ చైర్మన్

ఖమ్మంస్పోర్ట్స్: ఈనెల 10నుంచి మిర్చి మార్కెట్‌లో అమలు చేయనున్న ఈనామ్ వ్యవస్థకు ట్రేడర్లు సహకరించాలని ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ కోరారు. సోమవారం తన చాంబర్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిదులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనామ్ వ్యవస్థను ఖమ్మం మార్కెట్‌లో నిర్వహించేందకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే గేట్ ఎంట్రీని పరీక్షచేసి చూశామని, మంగళవారం నుంచి దానిని పూర్తిగా అమలుచేస్తామన్నారు. ఈ నెల10 నుంచి సీక్రెకట్ బిడ్డింగ్‌ద్వారా కొనుగోల్లు జరుగుతాయన్నారు. వ్యాపారులు ఎక్కడినుంచైనా కొనుగోలుచేసే అవకాశం ఉందన్నారు. ఈసందర్భంగా ఈనామ్ వ్యవస్థ అమలు ద్వారా ట్రైడర్ల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సీక్రెట్ బిడ్డింగ్ ద్వారా కొనుగోలుదారుడు పంటను కొనుగోలుచేసిన తర్వాత దానికి సంబంధించిన నగదును ఎగవేసే అవకాశం ఉందని ట్రేడర్లు ఆందోళన వ్యక్తంచేయగా దానిని కూలంకుశంగా పరిశీలిస్తామన్నారు. ఈసమావేశంలో చాంబర్ అధ్యక్షుడు కొప్పునరేష్, సెక్రటరి గొడవర్తి శ్రీనివాసరావు, దిగుమతుల శాఖ అధ్యక్షుడు యుగంధర్, సెక్రటరి మాటేటిరామారావు, ఎగుమతులశాఖ అధ్యక్షుడు మెంతులశ్రీశైలం, సెక్రటరీలు వీరబాబు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

6న జిల్లాపరిషత్ స్థాయి సంఘాల సమావేశం

ఖమ్మం కలెక్టరేట్: ఆగస్టు 6వ తేదీన జిల్లా పరిషత్ ఏడు స్థాయి సంఘాల సమావేశాలను చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30కు నిర్వహించే స్థాయి సంఘాల సమావేశానికి నాలుగు జిల్లాల అధికారులు తమ సమగ్ర నివేధికలతో హాజరుకావాలని ఆయన కోరారు.

భద్రాచలం ఎంపీటీసీ రాజీనామా



రాజీనామా పత్రాన్ని సీఈవోకు అందజేస్తున్న సునిత

ఖమ్మం కలెక్టరేట్: భద్రాచలం ఎంపీటీసీ అజ్మీరా సుమిత్ర తన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేశారు. ఆమె వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం ఆమె రాజీనామా పత్రాన్ని కమిషనర్‌కు పంపించనున్నారు. అక్కడ ఖాళీ అయిన స్థానాన్ని భర్తీచేసేందుకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిసింది.

గ్రామాల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు

మధిర: మండలంలోని జాలిముడి, జిలుగుమాడు, ఇల్లూరు గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు సోమవారం ఎల్ఈడీ బల్బులను ఏర్పాటుచేశారు. మండలంలోనే మొట్టమొదటిసారిగా గ్రామపంచాయతీలు ఎల్ఈడీ బల్బులను వినియోగించటం ప్రారంభించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బొగ్గుల అరుణకుమారి, దేవినేని సునీత, కోట సుధారాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కొఠారి రాఘవరావు, కర్లపూడి అప్పారావు, అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి, గురుబ్రహ్మం, కారుమంచి రాజశేఖర్, షేక్.నాగసైదులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసులు పెంచాలని విద్యార్థుల ఆందోళన



బస్సు ఆపి అందోళన చేస్తున్న దృశ్యం

చింతకాని: ఖమ్మం-పాతర్లపాడు బస్సు సర్వీసులు పెంచాలని మండలంలోని కొదుమూరు గ్రామం వద్ద విద్యార్థులు,ప్రయాణికులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఖమ్మం నుంచి చింతకాని మీధిగా పాతర్లపాడు గ్రామానికి కేవలం ఒక సర్వీసు మాత్రమే రావడంతో ఆ బస్సులో విద్యార్థులు కిక్కిరిశారు. ప్రతీ రోజు ఉదయం కాలేజీలకు వెళ్లే విద్యార్థులు వందల సంఖ్యలో ఉన్నా ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులు పెంచటం లేదని విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేశారు. సాయంత్రం సమయంలో కూడ చింతకాని వైపు బస్సులు పూర్తి స్థాయిలో నడవక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోయ్యారు. బస్సు ప్రయాణికులతో కిక్కిరవడంతో సుమారు 30నిమిషాల పాటు బస్సు నిలిపి ఆందోళన నిర్వహించారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పందించి ఎక్కువ బస్సు సర్వీసులను ఖమ్మం నుంచి చింతకాని మీధిగా పాతర్లపాడు వరకు నడపాలని విద్యార్థులు, ప్రయాణికులు డిమాండ్ చేశారు.

సినిమాలు

మధిర

● శాంతి	ఫిదా
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	గౌతమ్‌నంద
● వాసవి	మాయామాల్

ఇంటర్వ్యూ



పత్తిలో సస్యరక్షణ చేపట్టాలి

అనిల్‌కుమార్: ఏవో

మధిర: అధిక వర్షాలతో పత్తిలో వేరుకుళ్లు సోకటంతోపాటు తెల్లదోమ, పచ్చదోమ, పేనుబంక వచ్చిందని వీటి నివారణకు సస్యరక్షణ చర్యలను చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ రైతులకు సూచించారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: అధిక వర్షాల వలన రైతులకు మీరిచ్చే సూచనలేంటి?

ఏవో: అధిక వర్షాలుతో పత్తిలో వేరుకుళ్లు సోకింది. నివారణకు కాపర్‌ను, రిడోమిన్‌ఎన్‌టూ నీటిలో కలిపి వేరుమొదళ్లలో పోసి పంటను కాపాడుకోవచ్చు. సూక్ష్మపోషకాలు ఎకరాకు 150 గ్రాములు పోసుకుంటే బలం చేకూరుతుంది.

ఆంధ్రజ్యోతి: ఇతర తెగుళ్ల సమస్యలు ఏమైనా ఉన్నాయా?

ఏవో: పత్తిలో తెల్లదోమ, పచ్చదోమ పేనుబంక గమనించటం జరిగింది. ఇందుకు రైతులు ఎస్పేట్, రీజెంట్ లేదా ఆర్థీన్ లేదా కాన్ఫిడార్ పిచికారి చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: వరినార్లు పోస్తున్నారు. వారికిచ్చే సూచనలు ఏమిటి?

ఏవో: ప్రస్తుతం చెరువుల కింద వరినార్లు పోస్తున్నారు. ఇప్పటికే బోర్ల కింద నార్లు పోసుకున్న వారు నాట్లు వేసుకుంటున్నారు. రైతులు నారుమడుల్లో పక్షులు రాకుండా కార్బోఫ్యూరాన్ గుళికలను వేసుకోవాలి. నాట్లు వేశాక 24రోజు ల్లోపు నామినిగోల్డ్ కలుపుమందు పిచికారి చేసుకోవాలి. నేరుగా విత్తనాలు చల్లితే సాధి కలుపుమందు 2లేదా3రోజుల్లోపు చల్లుకోవాలి.

ఈ రోడ్లపై నడక నాట్యమే..

అసంపూర్తి రోడ్లతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
ప్రమాదాలకు గురవుతున్న వాహనచోదకులు

ముదిగొండ: బీటీ రోడ్డు పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేయటంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ కంకర తేలి, రాళ్లబాటను తలపిస్తున్నాయి. మండలంలోని పండ్రేగిపల్లి నుంచి కోదండరామాపురం, వల్లాపురం, గంధసిరి, పెద్దమండవ, మల్లారం వరకు బీటీ రహదారిగా మార్చేందుకు 2012-13లో ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. పమ్మి బస్టాండ్ సెంటర్లో రహదారి నిర్మాణానికి సీఆర్ఆర్ నిధుల నుంచి 2014-15లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ముదిగొండ మండలం పమ్మి-నేలకొండపల్లి మండలం అనాసగరం గ్రామాల మధ్య రహదారి పనులు చేపట్టారు. ఇక్కడ కూడా అరకొర పనులు చేపట్టి మధ్యలో వదిలేయటం వల్ల వాహనచోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం ఈ రహదారులన్నీ కంకరతేలి అధ్వానంగా మారాయి. ఎంఆర్ఆర్ గ్రాంటు నుంచి విడుదలైన నిధుల నుంచి బీటీ రహదారి నిర్మాణ పనులు మధ్యలోనే నిల్చిపోయాయి. పెద్దమండవ నుంచి గంధసిరి వరకు నిత్యం ప్రయాణీకులు, కూలీలు, రైతులు ఆటోల్లో, ట్రాక్టర్లలో ప్రయాణిస్తుంటారు. రహదారి కంకరతేలి ఉండటంతో రోడ్డుపై నడిచే పరిస్థితి లేకుండాపోయింది. కంకర తేలి దుమ్ము లేస్తుండటంతో వెనుక వచ్చే వాహనచోదకుల కళ్లల్లో పడి పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారం పనులు చేపట్టి మధ్యలోనే వదిలేయటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో రెండు మండలాల మధ్య ఉన్న రహదారి పూర్తికాకపోవడంతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌కు రైతులు తమ ఉత్పత్తులను తరలించుకొనేందుకు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. మండలంలోని పెద్దమండవ, గంధసిరి, బాణాపురం, మల్లారం, వల్లాపురం, పండ్రేగిపల్లి, పమ్మి, మల్లన్నపాలెం, చిరుమర్రి, కమలాపురం తదితర గ్రామాల రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్లను పూర్తిచేయాలని కోరుతున్నారు.



కంకర తేలి అధ్వానంగా ఉన్న రోడ్డు

కొనసాగుతున్న హరితహారం



కృష్ణాపురంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్, అధికారులు



నరసిం హపురంలో మొక్కలు నాటుతున్న అధికారులు

మధిర రూరల్: మధిర మండలం కృష్ణాపురం, ఆత్కూరు గ్రామాల్లో హరితహారం సోమవారం కొనసాగింది. కృష్ణాపురంలో మొక్కలు నాటి ఆమొక్కలకు రక్షణగా ముళ్లకంచెను ఏర్పాటుచేశారు. స్థానిక సర్పంచ్ కర్నాటి రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో ఆల్బర్ట్, తహసీల్దార్ మం గీలాల్‌తోపాటు పలుశాఖల అధికారులు హరితహారంలో పాల్గొన్నారు. అలాగే ఆత్కూరులోని పిల్లిగుట్ట వద్ద టౌన్ ఎస్ఐ తిరుపతిరెడ్డి, పోలీసు సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకె సంధ్యారాణి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండల పరిధిలోని నరసింహపురంలో సోమవారం ఎంపీపీ చావా ఆరుణ, ఎంఈవో మురళి మోహన్, సర్పంచ్ యరమల శ్రీనివాసరెడ్డిలతో కలసి మొక్కలు నాటారు. కండ్రిక గ్రామంలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఏపీవో కృష్ణలతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి చెట్టుగా మారే వరకు సంరక్షణ చేపట్టాలని కోరారు. మొక్కల పెంపకానికి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి చదువులో మీరు ఎదిగినట్టుగా మొక్కలను కూడా ఎదిగేల చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కత్తి దేవి, ప్రదాన ఉపాధ్యాయులు నాగరాజు, చావా రామకృష్ణ, శీలం వెంకటరామరెడ్డి, నాగేశ్వరరావు, రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గోన్నారు.

'దళారులను ఆశ్రయించొద్దు'

ముదిగొండ: డబుల్‌బెడ్‌రూమ్, ఆసరా పింఛన్లు, దళితుల మూడెకరాల భూమి కోసం మధ్యదళారులను నమ్మొద్దని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ సూచించారు. సోమవారం సాయంత్రం ముదిగొండలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బత్తుల వీరారెడ్డి, యూత్ అధ్యక్షుడు నరేష్ పాల్గొన్నారు.

'పవిత్రోత్సవాలను జయప్రదం చేయండి'

మధిర టౌన్: జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం నుంచి ఐదోతేదీ వరకు జరిగే వార్షిక పవిత్రోత్సవం, శాకాంబరీ అలంకార మహోత్సవాలను జయప్రదం చేయాలని దేవస్థానం పాలకమండలి సభ్యుడు పల్లపోతు వెంకటేశ్వరరావు కోరారు. స్వామివారి పవిత్రోత్సవాలు, శాకాంబరీ అలంకార మహోత్సవాల సందర్భంగా ఆలయ ఆగమశాస్త్రానుసారం ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా కోరారు.

వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

ముదిగొండ: మండల పరిధిలోని అర్హులైన వారందరికీ ఆసరా, డబుల్‌బెడ్‌రూమ్, మూడెకరాల భూమి పథకాలను అమలు చేయాలని వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు బత్తుల లెనిన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వ్య.కా.సం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పీసీ.వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దళితులకు మూడెకరాల భూమి పంపిణీలో ప్రభుత్వం విఫలమైందని గతంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించటంలోనూ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్య.కా.సం అధ్యక్షుడు మరికంటి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు కె.నర్సయ్య, వ్య.కా.సం డివిజన్ నాయకుడు పీసీ. వీరస్వామి, మండల కార్యదర్శి మందరపు వెంకన్న, ఎంపీటీసీ మర్లపాటి అనిత, దోమల పుల్లయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి సీఎస్.కళ్యాణ్, కేవీపీఎస్ జిల్లా నాయకుడు బంకా మల్లయ్య, మహిళా మండల అధ్యక్షురాలు మందరపు పద్మ పాల్గొన్నారు.

డిజిటల్ తరగతుల ప్రారంభం

ఎర్రుపాలెం: మండల పరిధిలోని నరసింహపురం, చోప్పకట్లపాలెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠాశాలల్లో సోమవారం ఎంపీపీ చావా ఆరుణ, ఎంఈవో మురళి మోహన్, సర్పంచులు యరమల శ్రీనివాసరెడ్డి, నరాల సంజీవరెడ్డిలతో కలసి డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిజిటల్ తరగతుల వలన విద్యార్థులకు చాలా సులభంగా పాఠాలు అర్ధమవుతాయని ఆసక్తిగా వింటారని తద్వారా విద్యార్థుల భవిష్యత్త్‌ను ఉన్నతంగా తీర్చిదిదచని పేర్కోన్నారు.

అనంతరం నరసింహపురంలో టీవీ దాత శీలం వెంకట రామిరెడ్డి దంపతు లను, చోప్పకట్లపాలెంలో దాత బోగ్గుల రామకోటారెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చావా రామకృష్ణ, గూడూరి రమణరెడ్డి, కత్తి దేవి, నాగేశ్వరరావు, రమేష్, రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలలో కంటి వైద్యశిబిరం

కారేపల్లి: కారేపల్లిలోని కస్తూర్బాగాంధి పాఠశాలలో సోమవారం నేత్రవైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ప్రభుత్వవైద్యశాల ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాలకు చెందిన నేత్రవైద్యాధికారి డి. మహేంద్ర పాల్గొని విద్యార్థినులకు కంటి పరీక్షలు చేశారు.పాఠశాలలోనే 180 విద్యార్థినులలో 15 మంది విద్యార్థినులకు కంటి సమస్య ఉందన్నారు. కళ్లజోళ్లను అందచేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఝాన్సీ సౌజన్య, జమున, ఏఎన్ఎం శ్యామల పాల్గొన్నారు.

మొక్కలతోనే భవిష్యత్

డీఆర్‌డీఏ పీడీ మురళీధర్‌రావు

రైతులకు టేకు, సుబాబుల్ మొక్కలు అందజేస్తున్నాం

పచ్చదనంతో గ్రామాలు కళకళలాడాలి





బురదరాఘవాపురం హైస్కూల్లో మొక్కలు నాటుతున్న పీడీ మురళీధర్‌రావు, టీఎల్ పేటలో మొక్క నాటుతున్న యువతి

కొణిజర్లలో..

ఏన్కూరు: మొక్కలతోనే భవిష్యత్ ఉంటుందని డీఆర్‌డీఏ పీడీ వంకాయల పాటి మురళీధర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బురదరాఘవాపురం ఉన్నతపాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా, కాపాడుకొనేవిధంగా మొక్కలను అందజేస్తున్నామని, టేకు, సుబాబుల్ మొక్కలను రైతులకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మొక్కలను నాటడమేకాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తద్వారా మొక్కలు పెరిగి వృక్షాలు మారి భవిష్యత్‌తరాల వారికి ఎంతో ఉపయోగపడతాయని, అటవీసంపద పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచటం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోతు మాధవి, తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో పాపారాణి, ఈవోఆర్‌డీ పుల్లారావు, ఏపీఎం కట్టా సురేంద్రబాబు పాల్గొన్నారు.

మొక్కను నాటి కాపాడుతున్న రమ్య

మండల పరిధిలోని టీఎల్‌పేట గ్రామానికి చెందిన జుజ్జూరి రమ్యశ్రీ గత ఏడాది నుంచి మొక్కలు నాటుతూ వాటిని కాపాడుకుంటూ వస్తుంది. అదేవిధంగా ఇప్పుడు కూడా రకరకాల మొక్కలు నాటుతూ వాటిని కాపాడుతూ ఆదర్శంగా నిల్చింది.

దిద్దుపుడిలో హరితహారం

కొణిజర్ల: మండల పరిధిలోని దిద్దుపుడి గ్రామంలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవోఆర్‌డీ జమలారెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంతో గ్రామం పచ్చదనంతో కళకలలాడాలని తెలిపారు. నాటుతున్న మొక్కలను ఒక్కటి కూడ చావకుండ పెంచి పెద్దచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

వైరా- వాసవీ

గౌతమ్‌నందా

ఏన్కూరు- లక్ష్మీనరసింహా

గౌతమ్‌నందా

ఏన్కూరు సమాచారం

తహసీల్దార్	- 9701346968
ఎంపీడీవో	- 9440906929
ఎస్ఐ	- 9440904272
ఎంఈవో	- 9885416782
ఏఎంసీ సెక్రటరీ	- 9508119940
వ్యవసాయ అధికారి	- 8886614250
విద్యుత్ ఏఈ	- 9440814142
గృహ నిర్మాణ ఏఈ	- 7799722902
పీహెచ్‌సీ డాక్టర్	- 9700266095
వెటర్నరీ డాక్టర్	- 9440597361

ఆరునుంచి ధర్నాలు, నిరసనలు



కరపత్రాన్ని విడుదల చేస్తున్న బీసీ సంఘం నేతలు

వైరా: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఈనెల ఆరు నుంచి తొమ్మిదోతేది వరకు ఢిల్లీలో నిర్వహిస్తున్న ధర్నా, నిరసనకు మద్దతుగా బీసీలంతా ఉద్యమించాలని బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు పిండిప్రోలు రామ్మూర్తి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోడేపల్లి కృష్ణమాచారి పిలుపునిచ్చారు. మండలంలోని రెబ్బవరంలో సోమవారం జరిగిన బీసీ సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యోగాలు, ఉద్యోగోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా రూ.50వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో మూడు రోజులపాటు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సంఘీభావంగా బీసీలంతా ఉద్యమించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. బీసీ సంఘం నాయకులు గుత్తా నాగరాజు, నాగేశ్వరరావు, బొడ్డు కృష్ణ, చిలివేరు నాగేశ్వరరావు, ధార్న రాఘవ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

వైరా:వైరా ప్రభుత్వ హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఏ.శేషగిరిరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆపాఠశాలలో శేషగిరిరావు, మాలతి దంపతులను సన్మానించారు. నాల్గోతరగతి విద్యార్థిని యామిని వేమన శతకపద్యవిధానం చేసి అలరించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పారుపల్లి జయలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట

సీపీఎం ఆందోళన

కారేపల్లి: జిల్లా వ్యాప్తంగా ప్రజసమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జాల్లా నాయకులు బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ముందుగా పార్టీకార్యాలయం నుంచి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నాయకుల మాట్లాడుతూ హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉపాధి కూలీలు చేసిన పనులకు అధికారులు బిల్లులు చెల్లించడం లేదన్నారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసరావు అందచేశారు. మండల కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు వీరభద్రంనాయక్, దుగ్గికృష్ణ, ఎంపీటీసీ సభ్యులు వజ్జా రామారావు, దారవత్‌బుజ్జి, సర్పంచ్ మాళోత్‌కిషోర్, దేవప్రకాష్, కె నరేందర్, జిల్లా మహిళ నాయకురాలు మెరుగు రమణ పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో హోమియో వైద్యశిబిరం



యోగాసనాలు నేర్పుతున్న డాక్టర్ కనకలక్ష్మి

వైరా: వైరాలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నేషనల్ ఆయూష్ మిషన్ ఆధ్వర్యంలో హోమియో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దేశీయ వైద్యవిధానాన్ని పాఠశాల విద్యార్థులకు చేరవేసే ఉద్దేశ్యంలో భాగంగా నేషనల్ ఆయూష్ మిషన్ పాఠశాలల్లో శిబిరాలను నిర్వహిస్తుందని వైద్యులు తెలిపారు. వైరా మండల హోమియో వైద్యాధికారిణి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునిక జీవనశైలిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విశిష్ట ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేశారు. విద్యార్థినులకు అవసరమైన హోమియో, ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యోగాసనాలు నేర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, డాక్టర్ సీహెచ్.నర్సింహారావు, డాక్టర్ మోహన్‌లాల్, కనకలక్ష్మి, వాల్వో, ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ సర్తాజ్ బేగం పాల్గొన్నారు.

రోడ్డుపై మట్టికుప్పలు

ద్విచక్రవాహనదారులకు ప్రమాదం

పలువురికి గాయాలు

ఆర్‌అండ్‌బీ ఎస్ఈకి ఎస్ఐ సమాచారం

పోలీసులు తొలగించిన మట్టికుప్పలు

కొణిజర్ల: సైడ్ బరమ్స్‌కు రోడ్డు పక్కన పోయాల్సిన మట్టిని ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా రోడ్డుపైనే పోయించారు. దీంతో సోమవారం రాత్రి మండల పరిధిలోని పల్లిపాడు వద్ద ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాదారులు ప్రమాదాలకు గురయ్యారు. వెంటనే ప్రమాదాలు జరగడంతో పోలీస్‌లకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ కృష్ణ సిబ్బందితో అక్కడకు వెళ్లారు. ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. విషయాన్ని రోడ్డుపై మట్టి ఉండటంతో ఆర్‌అండ్‌బి ఎస్ఈకి సమాచారం అందించామని ఎస్ఐ తెలిపారు. నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా పోలీసులు డోజరు సహాయంతో మట్టిని సరిచేశారు. ఇప్పటికైన అధికారులు రాత్రిపూట సైడ్‌బరం పోసే ముందు వెంటనే సదునుచేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.




రోడ్డుపై మట్టికుప్పలను సరిచేయిస్తున్న పోలీసులు



సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్న దృశ్యం

భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్‌సిగ్నల్!


హైదరాబాద్‌లో చినజీయర్‌స్వామిని కలిసిన మంత్రి తుమ్మల, ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి

వారంలోగా సీఎం ఆమోదానికి రామాలయ నమూనా



చిన్న జీయర్‌తో చర్చిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

భద్రాచలం: భద్రాద్రి వాసులతో పాటు రామభక్తులు ఎప్పుడెప్పుడా అని ఆత్రంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు చినజీయర్‌స్వామి నుంచి ఆమోదం లభించింది. సోమవారం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు, ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి, భద్రాద్రి దేవస్థానం ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్, అదర్వ వేద పండితులు గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు చినజీయర్‌స్వామిని హైదరాబాద్‌లో కలిశారు. ఈసందర్భంగా భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన నమూనాను ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి చినజీయర్‌స్వామికి వివరించారు. ఇదే సమయంలో దేవస్థానం అదర్వ వేద పండితులు మురళీకృష్ణమాచార్యులు ఇందుకు సంబంధించి పలు కీలక అంశాలను చినజీయర్‌స్వామికి తెలిపారు. దీంతో చినజీయర్‌స్వామి భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.



మాస్టర్ ప్లాన్ నమూనా

రాబోయే వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ఈ మాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయి అందజేయ నున్నారు. ఇదే సమయంలో ఈ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన కీలక అంశాలను సీఎంకు వివరించనున్నారు.

భద్రాద్రి దేవస్థానం మాస్టర్ ప్లాన్‌లో మొదటి ప్రాకారంలోస్వామి వారి కైంకర్యాలకు కేటాయించారు. ప్రధాన ఆలయం, లక్ష్మీతాయారు ఆలయం, భద్రుని కోవెల, చుట్టు ఆలయాలు, చిన్న యాగశాల, కనక సీతమ్మవారి కోవెల ఉండనున్నట్లు సమాచారం. ఉత్తరం కంటే దక్షణం తక్కువగా ఉండటంతో ఉత్తరం ఎంత వెడల్పు ఉందో అంత వెడల్పుతో దక్షిణ భాగాన్ని విస్తరింపజేయనున్నారు. దీంతో దక్షిణం వైపు 35 అడులు వెడల్పు మొదటి ప్రాకారం విస్తరించనుంది. ఈ క్రమంలో గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న చిత్రకూట మండపంను సైతం తొలగించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెండో ప్రాకారం 50 అడుగులు విస్తరించనుంది. ఇందులో నిత్య కల్యాణాలు, దర్బారు మండపం, భక్తులు వేచి ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఇదిలా ఉండగా దక్షిణం వైపు ఇటీవల మాడ వీధుల అభివృద్ధిలో భాగంగా తొలగించిన ఇళ్ల స్థానంలో నూతనంగా నిర్మించిన ఇళ్లు సైతం ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

హరితహారంలో జిల్లాకు రెండోస్థానం

- అన్ని హ్యాబిటేషన్లలో హరితసైన్యం ఏర్పాటు
- ఏన్కూరులో జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్



మొక్కకు నీళ్లు పోస్తున్న కలెక్టర్ లోకేష్ కుమార్



కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

ఏన్కూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూడోవిడత హరితహారంలో రాష్ట్రంలోనే ఖమ్మంజిల్లా రెండోస్థానంలో ఉందని కలెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు. సోమవారం ఏన్కూరు రెవెన్యూ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో 1.85 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటివరకు 1.16కోట్లు నాటినట్లు చెప్పారు. ఎక్కువగా అటవీప్రాంత భూముల్లో ఫారెస్టు, పోలీసు అధికారులు, సిబ్బంది సహకారంతో 50లక్షల మొక్కలు నాటుతున్నామన్నారు. రైతుల పొలాల్లోనూ, ఎవెన్యూ పాంటేషన్లకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నామని, ఒక పద్ధతి ప్రకారం ఎవెన్యూ ప్లాంటేషన్ చేస్తున్నామన్నారు. ఖమ్మంజిల్లాలో ఉన్న 15శాతం అటవీప్రాంతంలో పూర్తిగా మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ప్రతీ హ్యాబిటేషన్‌లో 50మందితో కూడిన హరితసైన్యం కమిటీలను ఏర్పాటుచేస్తున్నామని, మొక్కల సంరక్షణ బాధ్యత వారిదేనన్నారు. ఈ హరితసైన్యంలో పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలన్నారు. నూరుశాతం లక్ష్యాన్ని సాధించిన పంచాయతీలకు, మండలాలకు, పాఠశాలలకు జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నగదు బహుమతులు ఉంటాయన్నారు. అటవీ సరిహద్దులను గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. అధికారులందరూ విస్తృతంగా తమకు కేటాయించిన మొక్కల లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు.

పట్టాదారు, అనుభవదారు ఒకరే కావాలి

భూమి పట్టాదారు, అనుభవదారు ఒకరే అయి ఉండాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష చేశారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది మంచిగా పనిచేశారని అభినందించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో సైతం కలెక్టర్ ఇదే విషయాన్ని ప్రస్తావించి స్థానిక రెవెన్యూ అధికారులను మెచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోతు మాధవి, తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో పాపారాణి, ఎస్‌ఐ తోట నాగరాజు, ఈవోఆర్‌డీ పుల్లారావు, ఏపీఎం సురేంద్రబాబు, ఆర్‌ఐలు నళిని, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

మోదం...ఖేదం

- ఉద్రిక్తంగా కేటీపీఎస్
- అయోమయంలో కాంట్రాక్టు కార్మికులు
- కొందరు వేడుకల్లో..
- మరికొందరు నిర్వేదంలో..

కేటీపీఎస్(పాల్వంచ): ఏళ్లతరబడి ఉద్యోగాలకోసం ఎదురుచూసిన కొందరు కేటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల్లో తీవ్రమైన నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకుంటామని ఇచ్చిన హామీ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ కాంప్లెక్స్ నుంచి 2,619మంది విలీనంకోసం దరఖాస్తు చేసుకున్నారు. కేటీపీఎస్ ఓఅండ్ఎం(పాతప్లాంట్)నుంచి మొత్తం 1,122మందికి గాను 411మందికి, కేటీపీఎస్ 5,6దశల్లో(కొత్తప్లాంట్) 1,497మందికి గాను 1,203మందికి జాబితాలో స్థానం లభించింది. విలీనంలో పేర్లు వచ్చినవారు మిఠాయిలు పంచుకుంటూ వేడుకలు జరుపుకొంటుండగా పాతప్లాంట్ జాబితాలో పేర్లు రాని 711మంది, కొత్తప్లాంట్‌లో ఉద్యోగానికి నోచుకోని 294మంది ఆందోళన బాటపట్టారు. పాతప్లాంట్ కార్మికులు కర్మాగారం ఎదుట బైఠాయించి నిరసన తెలపారు. కొత్తప్లాంట్ కార్మికులు చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. కొందరు కాంట్రాక్టు కార్మికులు ఒంటిపై కిరోసిన్, పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా.. కేటీపీఎస్ వోఅండ్ఎం ఎదురుగా ఉన్న ఫ్లైయాష్‌ను ట్యాంకర్లలోకి నింపే సుమారు 30మీటర్ల ఎత్తుఉండే సైలోల పైకి ఎక్కి దూకుతామని బెదిరించారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ షుకూర్, ఎస్‌పీ ఎఫ్ డీఎస్పీ రంగరాజుభాస్కర్ భద్రత చర్యలు చేపట్టడంతో ఉద్రిక్తత తగ్గింది. కేటీపీఎస్ వోఅండ్ఎం చీఫ్‌ఇంజనీర్ సమ్మయ్య, 5,6వదశల చీఫ్‌ఇంజనీర్ మూర్తి జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావుతో ఫోన్‌లో మాట్లాడారు.



కేటీపీస్ ఎదుట కాంట్రాక్టు కార్మికుల ఆందోళన దృశ్యం

'సమాజంలో అసమానతలు అంతరించిపోవాలి'

వైరా: సమాజంలోని అసమానతలు అంతరించిపోవాలని హైదరాబాద్‌కు చెందిన దేవనాద్ జీయర్‌స్వామి సూచించారు. వైరాలోని శ్రీకోదండ రామాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెయ్యి సంవత్సరాల కిందటే భగవత్ రామానుజాచార్య సమాజానికి చేసిన సేవల గురించి వివరించారు. శంషాబాద్‌లో నిర్వహించిన అనేక కార్యక్రమాల గురించి పేర్కొన్నారు. రామానుజాచార్య విగ్రహ నిర్మాణం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ సీఐ మోహన్‌రావు, వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, చింతనిప్పు వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, కోదండ రామాలయ కమిటీ చైర్మన్ మిట్టపల్లి శివ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవనాద్

ఘనంగా నృసింహస్వామి శాంతి కల్యాణం

ఖమ్మంఎడ్యుకేషన్: ఖమ్మంలోని శ్రీస్తంభాద్రి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం వార్షిక పవిత్రోత్సవాల నేపథ్యంలో సోమవారం స్వామివారికి శాంతికల్యాణం నిర్వహించారు. ప్రత్యేక వేదికపై స్వామివారిని ఆశీనులను చేసి, మేళతాళాల నడుమ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా వివాహం జరిపారు. భక్తులు ఈ వేడుకను భక్తులు కళ్లారా తిలకించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామకృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో జగన్మోహన్‌రావు, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రణాళికే ప్రధానం..

● దుక్కులు దున్నే విధానంలో మెళకువలు పాటించాలి

● వరి నారుమడుల యాజమాన్యంపై ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు

మధిర: ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. వర్షాలు కురిసి జలాశయాల్లోకి నీరు రావడంతో రైతులు వరినార్లు పోసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. వరి నారుమడుల తయారీ, దమ్ము చేసే విధానాల్లో రైతులు పాటించాల్సిన మెళకువలను మధిర ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు వివరించారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడిన ఆయన రైతులు సూచనలు చేశారు.

నారుమడి తయారీ..

నాటు వేసేందుకు ఒకనెల ముందుగానే నారుమడి తయారుచేసుకోవాలి. నారు మడిని రెండుసార్లు దున్ని నీరు పెట్టి, రెండు మూడు సార్లు దమ్ము చేసుకొని నేలను చదునుచేసుకోవాలి. ఆ తర్వాత ఒక మీటరు వెడల్పుతో ఎత్తు మడులు లేదా దమ్ము నారుమడులు చేసుకోవాలి. పశువుల ఎరువు లేదా కంపోస్టు ఎరువును 5 సెంట్ల నారుమడికి 200 కేజీలు వేసుకోవచ్చు. విత్తనం నారుమడుల్లో వేయటానికి ముందు కార్బండిజం ఒక గ్రాము లేదా డైథేన్ 2.5గ్రాముల మందును ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తనశుద్ధి చేసుకోవాలి. వరి విత్తనాన్ని 16నుంచి 24గంటలు నానబెట్టి, 24నుంచి 36గంటల వరకు మండెకట్టుకోవాలి. మొలక శాతాన్ని గమనించి మొలకొచ్చిన విత్తనాన్ని నారుమడుల్లో సమానంగా వెదజల్లాలి. 5సెంట్ల నారుమడికి రెండు కిలోల నత్రజని (4.4 కేజీల యూరియా), ఒక కిలో పాస్పరస్(6.25కేజీల ఎస్ఎస్‌పీ) ఒక కిలో పొటాష్(1.6కేజీ ఎంవోపీ) ఎరువులను దమ్ములో సగం నత్రజని, మొత్తం భాస్వరం, పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి. మిగతా సగం నత్రజని ఎరువును 10నుంచి 15రోజుల వ్యవధిలో వేయాలి.

నారుమడుల్లో సస్యరక్షణ..

ఒక సెంటు నారుమడికి ఐదు కిలోల మొలకెత్తిన విత్తనాన్ని వేసుకోవాలి. నారుమడుల్లో పలుచటి పొరలాంటి నీరు ఉంచాలి. ఈ నీటిని ప్రతీ ఉదయం బయటకు పంపాలి. ఇలా చేయడం వల్ల మొలకశాతం పెరుగుతుంది. మొలకవేసిన మొదటివారం నారుమడుల్లో ఆరుతడులు పెట్టాలి. ఆ తర్వాత 2-3సెంటీమీటర్ల లోతు నీటిని ఉంచుకోవచ్చు. నారుమడుల్లో కలుపు నివారణకు ముందుగా బెంథియోకార్బ్(75మిల్లీ లీటర్లు) లేదా పెటిలాక్లోర్ 40మిల్లీ లీటర్లు లేదా బ్యూటాక్లోర్ 50మిల్లీ లీటర్లు లేదా పైరజోస్‌సల్ఫ్యూరాన్‌ఇథైల్ 5 గ్రాముల మందును పదిలీటర్ల నీటిలో కలిపి 5సెంట్ల నారుమడిలో వేసుకోవాలి. ఊద వంటి కలుపు నివారణకు 12నుంచి 15రోజుల తర్వాత సైహాలోఫాస్-పి-బుటైల్ 20మిల్లీలీటర్ల మందును పది లీటర్ల మందులో కలిపి పిచికారీ చేయాలి.

కాండంతొలుచు పురుగు నివారణ..

నార్లు తీయడానికి వారంరోజులు ముందుగా నారుమడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను 160గ్రాములు వేసుకుంటే కాండంతొలుచు వంటి పురుగులను అరికట్టవచ్చు. నారుమడుల్లో ఇనుముధాతు వంటి లోపం, ఆకులు తెలుపు రంగులో రావడం గమనిస్తే.. ఫెర్రస్‌సల్ఫేట్ పదిగ్రాములు లీటరు నీటిలో, రాక్‌సాల్ట్ ఒక గ్రాము లీటరు నీటిలో పిచికారీ చేయాలి.

ప్రధానం పొలం దుక్కులు..

ప్రధాన పొలాన్ని 15నుంచి 20రోజుల ముందు నుంచి తయారుచేసుకోవాలి. ముందుగా పొలాన్ని 1లేదా 2సార్లు వేసవి దుక్కులు దున్నుకోవాలి. పొలంలో పచ్చిరొట్ట పైర్లను జీలుగ, జనుము వేసుకొని భూమిలో కలియదున్నాలి. 15రోజులు నాటు వేయటానికి ముందు పొలంలో నీరుపెట్టి దమ్ము చేసుకోవాలి. దమ్మును పవర్‌టిల్లర్‌తో కూడా 15సెంటీమీటర్ల లోతులో చేసుకోవచ్చు. పొలాన్ని 2-3రోజులు నాటు వేయటానికి ముందు చదును చేసుకొని పలుచని నీరు ఉంచాలి. ఇలా తయారైన పొలంలో 25రోజుల వయస్సున్న నారు 4-6ఆకుల దశను గమనించి నాటుకోవాలి.

పంటకాలాన్ని బట్టి నారు వయసు..

పంట కాలాన్ని బట్టి నారు నాటే వయస్సు ఉంటుంది. తక్కువ కాలపరిమితిగల నారు రకాలను 30 రోజుల్లో నాటాలి. మధ్య కాలపరిమితి గల రకాలు 40రోజులు, దీర్ఘకాలపరిమితి గల రకాలు 50రోజుల వయసు మించకూడదు. ఒకవేళ అధిక వయస్సుగల నారు వాడినప్పుడు ఎక్కువ కుదులు ఉండేవిధంగా చూసుకోవాలి. ప్రధాన పొలంలో కాలిబాటలు ప్రతి రెండుమీటర్లకు 20సెంటీమీటర్ల బాట చేస్తే పంట ఏపుగా పెరుగుతుంది. ప్రధాన పొలంలో నాటు వేసిన తర్వాత ఆరు తడులు ఇస్తుండాలి. ఆ తర్వాత ఐదుసెంటీమీటర్లు, పిలకల దశలో 2-3సెంటీమీటర్లు, పూత దశనుంచి కోతకు పదిరోజుల ముందువరకు ఐదుసెంటీమీటర్ల నీరు ఉండేలా చూసుకోవాలి. మెళకువలు పాటిస్తే వరిసాగు అధిక దిగుబడులు వచ్చి లాభదాయకంగా ఉంటుందని శాస్త్రవేత్త శ్రీనివాసరావు తెలిపారు.

తండాలకు.. పంచాయతీ యోగం..?

● గుర్తింపునకు ప్రభుత్వ యోచన ● ఖమ్మం జిల్లాలో 65, భద్రాద్రి జిల్లాలో 137 కొత్త పంచాయతీలు..?

ఖమ్మం కలెక్టరేట్: తండాలకు పంచాయతీల యోగం పట్టనుందా..? అంటే.. అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో.. ఇది సాకారం కానుందనే ప్రచారం సాగుతోంది. ఎన్నికలకు ముందు వాగ్దానం మేరకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. దీనిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తండాల గుర్తింపు ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారులు సిద్ధంచేసి, ప్రభుత్వానికి పంపించారు.

2011 జనాభాలెక్కల ప్రకారం..

జిల్లా పునర్విభజనకు ముందే 245 తండాలను పంచాయతీలుగా మార్చాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 500 జనాభా దాటిన తండాలను అధికారులు గుర్తించారు. ఆయా తండాలకు సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామ సరిహద్దులు అనుసంధానంగా చిన్న చిన్న తండాలతో నూతన గ్రామాల మ్యాపులను కూడా సిద్ధం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై ఇటీవలె చర్చ జరగడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 2వేల పంచాయతీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో వీటికి మరింత ప్రాధాన్యత లభించనుంది.

తండాలకు ప్రాధాన్యం...

5వేల లోపు జనాభా కలిగిన మేజర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిని కూడా విడదీసి కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గతంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న తండాలు వాటి భౌగోళిక స్వరూపం ఆధారంగా తండాలను లెక్కకట్టారు. వీటిలో 500 నుంచి వెయ్యి జనాభా ఉన్న తండాలను వేర్వేరుగా గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు.

ఖమ్మంలో 65, భద్రాద్రి కొత్తగూడెంలో 137..

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం జనాభా ప్రాతిపదికన తండాలను గుర్తించారు. 500జనాభా కలిగిన తండాల వివరాలను ప్రత్యేకంగా రూపొందించారు. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 427 పంచాయతీలు ఉండగా.. అదనంగా 65 తండాలకు పంచాయతీలుగా మారే అవకాశం లభించనుంది. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ 205 పంచాయతీలు ఉండగా కొత్తగా 137 తండాలకు పంచాయతీలుగా అవకాశం లభించనుంది. ఇప్పటి వరకు తండాలకు కనీసం రహదారి సౌకర్యం కూడా అంతంతమాత్రంగానే ఉంది. అయితే.. పంచాయతీలుగా గుర్తిస్తే అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. పారిశుధ్యంతోపాటు గ్రామాల అభివృద్ధి మరింత మెరుగుపడుతుంది.

ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్నవి, కొత్తగా ఏర్పడే పంచాయతీలు

మండలం	పంచాయతీల సంఖ్య	ప్రతిపాదించినవి
ఏన్కూరు	14	10
సింగరేణి	19	15
కామేపల్లి	17	08
కల్లూరు	23	02
రఘునాదపాలెం	17	03
ఖమ్మం రూరల్	25	14
కొణిజర్ల	22	04
కూసుమంచి	29	07
నేలకొండపల్లి	26	02
పెనుబల్లి	22	01
తల్లాడ	22	01
తిరుమలాయపాలెం	28	04
వేంసూర్	19	01



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో....

మండలం	పంచాయతీల సంఖ్య	ప్రతిపాదించినవి
అశ్వాపురం	13	04
అశ్వారావుపేట	16	09
బూర్గంపాడు	09	04
చంద్రుగొండ	17	08
చర్ల	14	12
దమ్మపేట	18	12
దుమ్ముగూడెం	21	14
గుండాల	06	17
జూలూరుపాడు	12	13
కొత్తగూడెం	21	15
పాల్వంచ	11	07
పినపాక	17	04
టేకులపల్లి	12	11
ఇల్లెందు	08	07



సమాచారం సిద్ధంగా ఉంది

శ్రీనివాసరెడ్డి, డీపీవో ఖమ్మం

ప్రభుత్వం 500 పైగా జనాభా ఉన్న గిరిజన తండాలను ఇప్పటికే సర్వే చేసి సిద్ధం చేశాం. అయితే.. 5వేల జనాభా ఉన్న పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇంకా ఆదేశాలు రాలేదు. తండాలను గుర్తించి ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనకు పంపించాం.



అమ్మపాలు.. అమృతం

● బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరం

● ముర్రుపాలతో ఎదుగుదలకు పునాది

● అపోహలు వీడండి.. అవగాహన పెంచుకోండి

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు



ఖమ్మం కమాన్‌బజార్/అశ్వారావుపేట రూరల్: శిశువు ఆరోగ్యంగా ఉండటానికి తల్లిపాలే అత్యుత్తమైన, బలవర్ధకమైన ఆహారం. ఈ భూమ్మీద అడుగుపెట్టే చిన్నారికి తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి. కానీ.. కొందరు పిల్లలకు పాలివ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. శరీర సౌందర్యం తగ్గుతుందనే అపోహతో, అవగాహన లోపంతో చిన్నారులకు పాలు ఇవ్వట్లేదు. దీంతో.. పిల్లల్లో ఎదుగుదల లోపించటంతోపాటు ఆరోగ్యపరమైన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ.. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు...

వ్యాధినిరోధ శక్తి పెంపు..

తల్లిపాలు తాగిన శిశువు పౌష్టికాహారం పొందడంతోపాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెంపొందుతుంది. పేదరికంలో ఉన్న తల్లులు పిల్లలకు పాలు ఇచ్చేందుకు సరైన పరిజ్ఞానం ఉండని పరిస్థితి. దీంతో శిశువుల పలు రకాల వ్యాదుల బారినపడి అనారోగ్యంపాలు అయ్యి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటారు. తల్లిపాల వల్ల శిశువులలో 35శాతం మధుమేహ వ్యాధిని తగ్గించవచ్చు. నేటికాలంలో ఎంతోమంది మధుమేహం బారినపడి అనారోగ్యం పాలు అవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం తల్లిపాలు అందకపోవడమే. తల్లిపాలు సరైన విధంగా శిశువుకు అందించని మహిళలకు ప్రధానంగా రొమ్ము క్యాన్సర్లు అధికంగా వస్తున్నాయి. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగిస్తే 22 శాతం నవజాత శిశువు మరణాలు తగ్గించవచ్చు. మొదటి ఆరునెలల వరకు తల్లిపాలు అందిస్తే 15శాతం, ఆరునెలల తరువాత ఇంటిలో వండిన పౌష్టికాహారాన్ని బిడ్డకు అందనంగా అందిస్తే మంచిది

ఇరు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరగనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11ప్రాజెక్టుల పరిధిలో 2,060 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు 17,756మంది, చిన్నారులు సుమారు 77వేల మంది ఉన్నారు. ఖమ్మం జిల్లాలో మెయిన్ సెంటర్లు 1650 ఉండగా.. మినీ అంగన్‌వాడీలు 291 ఉన్నాయి. ఆయా.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు 22వేల మంది ఉండగా.. మూడు సంవత్సరాలలోపు వయసున్న చిన్నారులు 42వేల మంది ఉన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు ఆరోగ్యం పట్ల, పోషకాహారం తీసుకోవటం పట్ల అనేక జాగ్రత్తలు చెబుతున్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ తల్లి శిశువు క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో.. ప్రతీరోజూ ర్యాలీలు, సదస్సులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పాలు పట్టకపోతే రొమ్ము కేన్సర్..

ధనిక దేశాలతోపాటు మన దేశంలోనూ తల్లులకు అధికశాతం రొమ్ము కేన్సర్ బారిన డుతున్నారు. దీనికి ప్రధాన కారణం బిడ్డకు తల్లిపాలు పట్టకపోవడ మేనని వైద్య నిపుణు లు తేల్చి చెబుతున్నారు. మహిళలందరికి తల్లిపాల ఆరోగ్య సౌలభ్యాలపై అవగాహన కల్పించాలి. ఈసమస్య ఉద్యోగం చేస్తున్న మహిళలపై అధికంగా ఉంటుంది. సమయంలేకనో.. ఆరోగ్యం చెడుతుందనే అపోహతోనో పిల్లలకు పాలివ్వడాన్ని మానేస్తున్నారు. తద్వారా తల్లులకు రొమ్ము కేన్సర్, పిల్లల ఆయుష్షు తగ్గిపోతోంది. పిల్లలకు పాలివ్వడం అదృష్టంగా భావిస్తే చిన్నారుల ఆరోగ్యానికి అదే శ్రీరామరక్ష.



డబ్బా పాలతో పిల్లలకు ఎన్నో అనర్థాలు

మొదటి వ్యాధి నిరోధక వేక్సిన్..

ప్రసవించిన తరువాత వచ్చే పాలను 'ముర్రు పాలు' అంటారు. దీనికి 'కీలస్ట్రామ్' అని కూడా అంటారు. ముర్రుపాలను పిండి పారవేయకూడదు. బిడ్డ పుట్టిన అరగంట లోపలే ముర్రు పాలను శిశువుకు తాగిపిస్తే బిడ్డ దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇందులో పోషకాలు అధికంగా ఉండటమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి కూడా కలిగి ఉంటుంది. ఆరోగ్యాభివృద్ధికి ప్రకృతి వర ప్రసాదం. ఖర్చులేని పద్ధతి కావడంతో తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు మంచి సంబంధం, ప్రేమ, అభిమానం ఆప్యాయత పెరుగుతుంది. శిశువుకి తన పాలు ఇవ్వడం వల్ల తల్లి శరీరంలో 'ఆర్సిటిసిన్' హార్మోన్ విడుదలవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం తల్లిపాలు తాగించడం వల్ల శిశు మరణాలు చాలా వరకు తగ్గాయని తేలింది. ప్రసవం తరువాత గర్భాశయం తొందరగా సహజ పరిమాణానికి తగ్గడానికి ఈహార్మోను సహాయపడుతుంది. తరుచుగా శిశువుకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ములు గడ్డ కట్టవు. నొప్పి ఉండదు. స్థూలకాయం ఏర్పడటం తగ్గుతుంది. తల్లి పాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా ఉపయోగపడుతుంది. బిడ్డల్ని వదిలి కూలి పనికి వెళ్లే తల్లులు తమ పాలను ఒక పరిశుభ్రమైన గ్లాసులో పించి సురక్షిత ప్రాంతంలో ఉంచి ఎనిమిది గంటలలోగా ఆ పాలను శిశువులకు చెంచాతో గానీ ఉగ్గుగిన్నెతో గానీ పట్టించవచ్చు. ఒక తల్లి మరో తల్లి బిడ్డలకు అత్యవసరమైన సమయాలలో పాలు పట్టించవచ్చు. దీర్ఘకాల వ్యాధులు ఉన్న తల్లులు వైద్యుల సలహా మేరకు శిశువుకు పాలివ్వాలి. హెచ్ఐవీ ఇన్‌ఫెక్షన్ ఉన్న తల్లులు పోతపాలు సురక్షితంగా ఇవ్వలేనప్పుడు కేవలం పాలను ఆరు నెలల వరకు శిశువుకు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరం

తల్లిపాలు ఎక్కువగా రావాలంటే...

గర్భవతిగా ఉన్న సమయంలోనే ఎటువంటి మానసిక సమస్యలు లేకుండా, ఆహ్లాదకర వాతావరణంలో తల్లి ఉండాలి. తాను ఆరోగ్యంగా ఉంటేనే.. పుట్టే బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. పౌష్టికరమైన ఆహారం తీసుకోవటం ద్వారానే తల్లికి పూర్తిస్థాయిలో పాలు పడతాయి.

అవగాహన అంతంతే...

ఐసీడీఎస్‌తోపాటు వివిధ శాఖల ద్వారా తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నా.. ప్రయోజనం అంతంతే కనిపిస్తోంది. అపోహలతో అనేకమంది ఇప్పటికీ పిల్లలకు పాలు ఇవ్వటం లేదు. ముర్రుపాలు మంచివి కావని కొందరు, తమ సౌందర్యం దెబ్బతింటుందని మరికొందరు పిల్లలకు పాలివ్వకపోవట్లేదు. దీనివల్ల ఇటు పిల్లలు, అటు తల్లులు ఇద్దరూ అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పటికైనా జనం తల్లిపాల అవసరాన్ని గుర్తించాలని అందరూ కోరుతున్నారు.

ఇదీ షెడ్యూల్..

బిడ్డ ఎదుగుదల తల్లిపాలతోనే సాధ్యమని.. ముర్రుపాలు వ్యాక్సిన్‌గా పనిచేస్తాయని డీడబ్ల్యువో(జిల్లా సంక్షేమఅధికారి) రాయపుడి వరలక్ష్మి అన్నారు. ఆగస్టు ఒకటోతేదీనుంచి ఏడోతేదీ వరకు తల్లిపాలవారోత్సవాలను నిర్వహిచన్నుట్టు సోమవారం ఆమె కార్యలయంలో విలేకరులకు తెలిపారు. వారోత్సవాల ద్వారా బాలింతల్లో అవగాహన పెరగాలని సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గత 25ఏళ్లుగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తూ.. అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఒకటోతేదీన జిల్లాస్థాయి పరిస్థితిని సమీక్షించి, తల్లిపాల ఉపయోగాలపై బాలింతలకు వైద్యులద్వారా కౌన్సెలింగ్ కార్యక్రమం, రెండోతేదీన ప్రాజెక్టుస్థాయిలో 'ఐవైసీఎఫ్' ప్రాక్టిసెస్‌పై సమీక్ష, మూడోతేదీన గర్భిణి, బాలింతలఇళ్లను సందర్శించి.. వారికి అవగాహన కలిగించటం, నాలుగోతేదీన అంగన్‌వాడీ కేంద్రస్థాయిలో తల్లిపాల పాముఖ్యతపై గర్భిణి, బాలింతులకు అవగాహన కార్యక్రమం, 5,6 తేదీల్లో అంగన్‌వాడీ కేంద్రస్థాయి, సెక్టార్ ప్రాజెక్టుస్థాయి పరిధిలో ఆసుపత్రులును సందర్శించి.. వైద్యసిబ్బందితో కలిసి గంటలోపు పిల్లలకు ముర్రుపాలు పట్టించే విషయాన్ని వివరించటం, ఏడో తేదీన అంగన్‌వాడీ కేంద్రస్థాయిలో గ్రామసభలకు హాజరై.. తల్లిపాలగురించి అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు డీడబ్ల్యువో వరలక్ష్మి వివరించారు.

పోషకాహారం.. జాగ్రత్తలు

తల్లి సరియైన పోషకాహారం తీసుకోకపోతే రక్తహీనత బారినపడే అవకాశం ఉంది. తల్లి గర్భంలో శిశువు ఉన్న సమయంలో తల్లి ఎర్ర రక్తకణాలు, ఇనుము ధాతువు, మృతకణజాల నిర్వహణకు రోజుకు ఎనిమిది మిల్లీ గ్రాముల ఇనుము అదనంగా అవసరం. దాంతోపాటు, పిండం, కాలేయంలో ఇనుము నిల్వ చేయటం కోసం కూడా అవసరమవుతుంది. తల్లిలో ఇనుము లోపం లేకుండా ఉండటానికి ప్రతి రోజూ ఐఎఫ్ఏ మాత్రలు తీసుకోవాలి. సాధారణ మహిళ రోజుకు 100 మైక్రోగ్రాముల ఫోలిక్‌యాసిడ్ మాత్రలు తీసుకుంటే గర్భిణులు సుమారు 400 మైక్రోగ్రాముల ఫోలిక్‌యాసిడ్ మాత్రలు వేసుకోవాలి. బెల్లం, ఖర్జూర, ఆకుకూరలు ఎక్కువగా తినటం ద్వారా ఐరన్‌శాతం పెరిగే అవకాశం ఉంది.

పాలివ్వకపోతే అనర్థమే..

భూక్యా జ్యోతి, వైద్యురాలు, అశ్వారావుపేట



పిల్లలకు పాలివ్వడం తల్లిబిడ్డకు శ్రేయేస్కరం. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే పాలు ఇవ్వడమే ఏకైకమార్గం. తల్లులు ఎంత ఎక్కువగా పాలు ఇస్తే అంత మంచిది. చిన్నప్పటి నుంచే డబ్బాపాలు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి తగ్గి వ్యాధుల బారినపడతారు.

రెండేళ్ల వరకు ఇవ్వొచ్చు..

వరలక్ష్మీ, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, ఖమ్మం



పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి. ఆరు నెలల తరువాత అదనపు ఆహారం ఇస్తూ పాలను ఇవ్వాలి. దాదాపు రెండేళ్ల వరకు నిరభ్యతరంగా బిడ్డకు పాలివ్వాలి. తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకున్నాం.

పాలిస్తే కలిగే ఆనందమే వేరు...

చిన్నంశెట్టి పల్లవి, నారాయణపురం



తొమ్మిది నెలల పాటు మోసి కన్న బిడ్డలకు కొందరు పాలివ్వటం భారంగా భావిస్తారు. ఏవేవో కారణాలుచూపుతూ పిల్లలకు పాలివ్వట్లేదు. అసలు, బిడ్డలకు పాలిచ్చే సమయంలో తల్లికి కలిగే ఆనందమే వేరుగా ఉంటుంది. తన ప్రతిరూపాన్ని చూసుకుని అమ్మ మురిసిపోతుంది.

అవగాహన కార్యక్రమాల ద్వారానే మార్పు..

ఝాన్సీ లక్ష్మీబాయి, ఐసీడీఎస్ పీడీ, భద్రాద్రి కొత్తగూడెం



ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాం. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీలు, అవగాహన సదస్సులు జరుపుతాం. తల్లిపాలే బిడ్డకు ముఖ్య పోషకాహారమని తెలియజేస్తాం. అందరితో కలిసి తల్లిపాల గొప్పతనాన్ని చాటుతాం.

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

కమాన్‌బజార్: నగరంలోని డెయిరీఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ నాగార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీనగర్, ఇందిరానగర్, మమతా ఆసుపత్రి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సినిమాలు

- ఆదిత్య — బాహుబలి -2
- వినోద — ఫిదా
- సుందర్‌మ్యాక్స్ — వాసుకి
- నర్తకి — డీజే(దువ్వాడ జగన్నాథమ్)
- తిరుమల — గౌతమ్‌నందా
- కిన్నెరసాని — దండుపాళ్యం 2
- శ్రీనివాస — నిన్నుకోరి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్‌ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

● డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

నేటి మొక్కలే భవిష్యత్‌కు ప్రాణాధారం

జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత ● యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో హరితహారం ● పటేల్ స్టేడియంలో మొక్కలు నాటిన క్రీడాకారులు







ర్యాలీ ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కవిత, మొక్క నాటుతున్న కవిత, మేయర్, వనజీవి తదితరులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

స్పోర్ట్స్: రాష్ట్ర యువజన క్రీడాశాఖ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో మూడో విడత హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మొక్కలే భవిష్యత్‌కు ప్రాణాధారమని అన్నారు. అనంతరం స్టేడియంలో జిల్లా పరిషత్ సిబ్బంది, క్రీడాసంఘాల బాధ్యులు, యువజన సంఘాల బాధ్యులు, అకాడమి క్రీడాకారులు, స్టేడియం సిబ్బంది కలిసి సుమారు వెయ్యి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ అకాడమి క్రీడాకారులకు బెడ్‌షీట్లు, తలదిండ్లు అందించారు. ఈ కార్యక్రమాల్లో పద్మశ్రీ వనజీవి రామయ్య, జిల్లా అటవీ అధికారి సునీల్‌ఎస్ హీరామత్, మేయర్ పాపాలాల్, డిప్యూటీమేయర్ బత్తుల మురళి, డీవైఎస్‌వో పరందామిరెడ్డి, కార్పొరేటర్లు పగడాల నాగరాజు, చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, ఎంపీడీవో శిరీష, అథ్లెటిక్స్ కోచ్ ఎండీ గౌస్, జిమ్నాస్టిక్స్ కోచ్ గౌస్‌పాషా, వాలీబాల్ కోచ్ అక్బర్‌అలీ, బాస్కెట్‌బాల్ కోచ్ కె.సైదులు, ఉషూకోచ్ పరిపూర్ణచారి, స్విమ్మింగ్ కోచ్ కె.కొండలరావు, స్కేటింగ్ కోచ్ కె.సురేష్, క్రికెట్‌నెట్స్ ఇన్‌చార్జ్ మతిన్, యువజన సంఘాల సమితి జిల్లాఅధ్యక్షుడు వెంకటరమణ బ్యాడ్మింటన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిపురపు సుదర్శన్‌రావు, జిమ్నాస్టిక్ అసోసియేషన్ సెక్రటరి లక్ష్మణ్, వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గోవిందరెడ్డి, ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఆదర్శ్, పీడీలు రఘునందన్, శ్యాంబాబు, యువజన క్రీడలశాఖ కార్యాలయం సూపరింటెండెంట్ శ్వేత, టైపిస్ట్ నాగమణి పాల్గొన్నారు.

అర్చకుడు నవీన్ అంత్యక్రియలు పూర్తి



నివాళులర్పిస్తున్న నాయకులు

కమాన్‌బజార్: నగరంలోని పాండురంగాపురం శ్రీసీతారామాలయంలో అర్చకుడిగా పని చేస్తున్న నవీన్(23) అంత్యక్రియలు సోమవారం పూర్తయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన నవీన్ ఎనిమిదేళ్లుగా పాండురంగాపురంలో ఉంటున్నాడు. ఆదివారం ఆయన శుభకార్యంలో పాల్గొనేందుకు మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయానికి స్నేహితుడితో కలిసి వెళ్లాడు. తిరిగి వస్తుండగా వారి వాహనం ఆగి ఉన్న డీసీఎం వ్యాన్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు.

పలువురి నివాళి..

నవీన్ మృతదేహాన్ని అతని గురువు రవి కుమార్‌శర్మ, టీఆర్‌ఎస్‌నాయకులు కొనకంచి ప్రసాద్, నర్ర యల్లయ్య, కుర్రా భాస్కర్, హెచ్చు ప్రసాద్, వీరన్న, వెంకన్న, కేబుల్ కృష్ణమాచారి, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు మలీదు వెంకటేశ్వర్లు, బోయన సురేష్, శీలం శ్రీను, చిన్నమల్లేశం తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ఐటీఐ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్: ఐటీఐ సప్లమెంటరీ పరీక్షలు సోమవారం నగరంలో ప్రారంభమయ్యాయి. నగరంలో మూడుకేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఐటీఐ కేంద్రంలో ఉదయం 15మంది విద్యార్థులకు ఏడుగురు హాజరయ్యారు. ఎనిమిది మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 94మంది విద్యార్థులకు 83మంది హాజరైనట్టు కన్వీనర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ పరీక్షలను జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత పర్యవేక్షించారు.

రఘునాథపాలెంలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ

రఘునాథపాలెం: మండలంలో మూడు విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్లు సోమవారం చోరీకి గురయ్యాయి. ఏఈ నారాయణ కథనం ప్రకారం.. ఈర్లపుడి రోడ్‌లో 2, ఇల్లెందు రోడ్డులో ఒకటి 25కేవీఏ విద్యుత్ ట్రాన్సుఫార్మర్లు చోరీకి గురయ్యాయి. వీటివిలువ రూ.75 వేలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ గోపి తెలిపారు.

పరిష్కృతే... ప్రజావాణి

గ్రీవెన్స్ రద్దయినా.. ఫిర్యాదుదారుల రాక ● పరిష్కృతిలోనే దరఖాస్తుల స్వీకరణ



కలెక్టరేట్‌లో పరిష్కృతి విభాగంలో దరఖాస్తులు అందిస్తున్న ప్రజలు

కలెక్టరేట్: హరితహారం కార్యక్రమంలో భాగంగా రెండు వారాలుగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు రద్దు చేశారు. అయినా సోమవారం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. జడ్పీలో ప్రజావాణి రద్దు అయ్యిందని తెలుసుకున్న ఫిర్యాదుదారులు కలెక్టరేట్‌లోని పరిష్కృతి విభాగం వద్ద బారులు తీరారు. కలెక్టర్, జేసీ, అందుబాటులో లేకపోవడంతో కనీసం డీఆర్వోనైనా కలుసుకుని తమ గోడు చెబుదామని అనుకున్నారు. కానీ ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలు తమ అర్జీలను పరిష్కృతిలోని సిబ్బందికి అందజేశారు.

ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్: మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై నగరంలోని ప్రభుత్వామహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూఎన్‌డీపీవో కో ఆర్డినేటర్ శాంతి మాట్లాడారు. ఏయే కోర్సులు చదివితే ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయో ఆమె వివరించారు. ఈ అవకాశాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

'ప్రతీవిద్యార్థి లక్ష్యంతో ముందుకుసాగాలి'

ఎడ్యుకేషన్: ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకుసాగాలని అర్బన్ సీఐ నాగేంద్రాచారి అన్నారు. సోమవారం నగరంలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లక్ష్యాన్ని చేరేందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలన్నార. బొమ్మ విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు మాట్లాడారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ నెల 2వ తేదీన వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం, కేసు నమోదు

క్రైం: వివాహిత అదృశ్యమైన ఘటనపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని సరితా క్లినిక్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఈనెల 28న పిల్లలను ట్యూషన్‌కు పంపించి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెత్త సేకరణ వివాదం

కాంట్రాక్టర్‌తో విభేదాలు ● ట్రాక్టర్‌ను నిలిపివేయించిన అధికారి..?

కార్పొరేషన్: కార్పొరేషన్‌లో చెత్తసేకరణ ట్రాక్టర్‌ను ఒక అధికారి నిలిపివేయడం సోమవారం సాయంత్రం తీవ్ర చర్చకు దారి తీసింది. చెత్త సేకరణ ట్రాక్టర్ రాకపోవడంతో హోటళ్ల యజమానులు కొందరు కార్పొరేషన్‌కు వచ్చి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ప్రశ్నించారు. చెత్త సేకరణ కాంట్రాక్టర్‌ను కార్పొరేషన్‌లోని ఓ అధికారి డబ్బులు అడిగారని, అతను డబ్బులు ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ టైర్లకు గాలి తీసి కార్పొరేషన్‌లోనే ఉంచారనే వార్త సోమవారం సాయంత్రం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. నగరంలో రిక్షాల ద్వారా చెత్తను సేకరిస్తుంటారు. అందుకు ఇంటి యజమానుల నుంచి రూ.20వసూలు చేస్తున్నారు. అలాగే ఒక కాంట్రాక్టర్ గత కొన్నేళ్లుగా హోటళ్లు, ఆసుపత్రుల వద్ద ట్రాక్టర్‌ద్వారా చెత్తను సేకరిస్తున్నాడు. అందుకు రూ.50 చొప్పున వసూలు చేస్తున్నాడు. అందుకు కార్పొరేషన్ అధికారులు కూడా అనుమతిని ఇచ్చారు. దీంతో కాంట్రాక్టర్ తన సొంత ఖర్చుతో కూలీలను పెట్టుకుని చెత్త సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నాడు. అయితే హోటళ్లు, ఆసుపత్రుల వద్ద మాత్రమే అతను చెత్తను తొలగిస్తూ వారినుంచి రూ.50వసూలు చేస్తున్నాడు. కేవలం వాణిజ్యప్రాంతాల్లో చెత్తను సేకరిస్తూ యూజర్ చార్జీల కింద రూ.50వసూలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్‌లోని ఓ అధికారి ఆ కాంట్రాక్టర్‌ను పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేసినట్టు తెలిసింది. చెత్త సేకరణను యూజర్ చార్జీల ద్వారా నెలకు లక్షలాది రూపాయలు వస్తున్నాయని, కొంత మొత్తం ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను ఆ అధికారి డిమాండ్ చేసినట్లు తెలిసింది. కానీ అతను ఇవ్వకపోవడంతో ఆ అధికారి కాంట్రాక్టర్‌కు చెందిన ట్రాక్టర్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉంచినప్పుడు టైర్లకు గాలి తీయించినట్లు కార్పొరేషన్ కార్యాలయంలో చర్చించుకుంటునాఅ్నరు. అయితే చెత్త సేకరించే ట్రాక్టర్ తమ ప్రాంతానికి రాకపోవడంతో సోమవారం సాయంత్రం కొందరు హోటళ్ల యజమానులు కార్పొరేషన్ కార్యాలయానికి రావడంతో అసలు విషయం గుప్పుమంది. హోటళ్ల యజమానులు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడారు.



శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న హోటళ్ల యజమానులు

● యువమోర్చా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు

మయూరి సెంటర్: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంత్యుత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న 'ఖేలోభారత్'లో బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ, ఖోఖో, గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నట్టు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పోతుల వీరచంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి 6వరకు నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నిర్వహించే ఈ పోటీలకు 18నుంచి 35 ఏళ్లలోపు యువకులు అర్హులని, ఆగస్టు2వ తేదీలోపు జట్ల వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో గెలిచిన వారికి మొదటి బహుమతి రూ.పదివేలు, రెండవ బహుమతి రూ.5వేలు అందిస్తారని, వారిని రాష్ట్రస్థాయి ఆటపోటీలకు పంపుతామని పేర్కొన్నారు. ఆసక్తికలవారు 9573727747, 9949953036 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

● ఫైనాన్స్ వ్యాపారి దివాళా పిటిషన్ దాఖలు

లీగల్: ఖమ్మంఅర్బన్ మండలం ధంసలాపురం గ్రామానికి చెందిన ఆటో ఫైనాన్స్ వ్యాపారి భరతపురి బుచ్చయ్య దివాలా పిటీషన్ దాఖలు చేశారు. సోమవారం ఖమ్మం సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో రూ. 6లక్షల 71వేలకు దివాళ పిటీషన్ దాఖలుచేశారు. దివాళపిటీషన్ దారుడు 2010 నుంచి ఖమ్మంలో ఆటోఫైనాన్స్ చేశాడు. ఆటోలు కొనడం అమ్మడం చేసేవాడు. వీటితోపాటు ఆటో ఫైనాన్స్ చేశాడు. ఈ క్రమంలో వ్యాపార అభివృద్ధికి సన్నిహితులవద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకున్నారు. కానీ వ్యాపారం సక్రమంగా సాగకపోవడంతో పాటు రుణదాతల ఒత్తిడి అధికమవడంతో మొత్తం పదిమంది ప్రతివాదులపై దివాళ పిటీషన్ దాఖలు చేశాడు.

ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ఠ పరచాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

అర్బన్: ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ఠపరిచి ప్రజలకు నిత్యావసరాలు సరిపడా సరఫరా చేయాలని పలు సంఘాలకు చెందిన ప్రతినిధులు డిమాండ్ చేశారు. సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని మంచికంటి హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల రవికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల నిత్యావసర వస్తువుల సరఫరాను కుదించడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేషన్ కార్డు ద్వారా తొమ్మిది రకల నిత్యావసరాలను సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ బియ్యం మినహా మరే ఇతర సరుకులు రావడం లేదని అన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె. నరసింహారావు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిత్యావసర వస్తువుల సరఫరా కుదించడం దారుణమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకుడు కె. నర్సయ్య మాట్లాడుతూ.. పౌరసరఫరాలను గతంలో మాదిరిగా పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ జిల్లా కార్యదర్శి ఎం. ఉపేందర్, సంగయ, సత్యానారాయణ పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న లింగాల రవికుమార్

నేటి నుంచి వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు

సాంస్కృతికం: నగరంలోని కమాన్‌బజార్ వేంకటేశ్వరస్వామి ఆలయం పవిత్రోత్సవాలు మంగళవారం నుంచి మూడో తేదీ వరకు జరుగుతాయని ఆలయ ఈవో జగన్మోహన్‌రావు సోమవారం తెలిపారు. 3వ తేదీన 108 కలశాలతో అభిషేకం నిర్వహిస్తామన్నారు. అలాగే శాంతికల్యాణం జరుగుతుందన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ బాలసాని

బైపాస్‌రోడ్: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తన నివాసంలో సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. నగరంలోని ఖమ్మం బుర్హాన్‌పురానికి చెందిన కావూరి శ్రీలక్ష్మికి మంజూరైన రూ.60వేల చెక్కును ఆయన అందజేశారు.

'ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి'

మయూరి సెంటర్: జిల్లాలో అన్ని మార్కెట్లలో పత్తి కొనుగోళ్లకు ముందస్తుగా సీసీ కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఏఎంసీ చైర్మన్ జి.కృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. పంటలను విక్రయించేందుకు మార్కెట్‌కు వస్తే దళారీ వ్యవస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, గుర్రం అచ్చయ్య పాల్గొన్నారు.

బాలల సైన్స్ కాంగ్రెస్ కరదీపిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ శిక్షణ కరదీపికను సోమవారం డీఈవో కార్యాలయంలో డీఈవో విజయలక్ష్మీబాయి ఆవిష్కరించారు. ఈ నెల 8, 9 తేదీలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. 8వ తేదీన మధిర డివిజన్, 9న ఖమ్మండివిజన్ ఉపాధ్యాయులకు ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో శిక్షణ ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు, సైన్సుపట్ల ఆసక్తిగలవారు శిక్షణకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9440450143లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ మురళీ, సైన్సు జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, డీసీఈబీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, డీఎస్‌వో సైదులు పాల్గొన్నారు.

'చైనా వస్తువులను బహిష్కరించాలి'

మయూరి సెంటర్: చైనా వస్తువులను ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు వాడకూడదని, విక్రయించవద్దని ప్రజలను చైతన్య పర్చనున్నట్లు ఖమ్మంవర్కింగ్ సంఘ్‌చాలక్ కాటేపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చైనా వస్తువులు మనదేశంలో 40శాతం ఉన్నాయని, వాటి వల్ల మన ఆర్థిక వ్యవస్థ దిగజారుతోందని అన్నారు. కార్యక్రమంలో సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్రసదస్సుకు తరలాలని ప్రచారం



కరపత్రాలు పంచుతున్న దృశ్యం

మయూరి సెంటర్: రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాదులో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లాకార్యదిర్శ మంద వెంకటేశ్వర్లు సదస్సు కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లైన ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపారావు, కృష్ణ, నర్సయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

● జాగృతి యువజన సమాఖ్య కన్వీనర్‌గా శిరీష్



నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

ఎడ్యుకేషన్: తెలంగాణజాగృతి యువజన సమాఖ్య నియోజకవర్గ కన్వీనర్‌‌గా ఎం.శిరీష్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనం నాగేంద్రకుమార్ సోమవారం తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌ఆచారి, రాష్ట్రయూత్ కన్వీనర్ విజయ్, జిల్లాఅధ్యక్షుడు సుందర్ తదితరులకు శిరీష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రి ఎదుట కాంపౌండర్ బంధువుల ఆందోళన

టౌన్: నగరంలోని బాబురావు పెట్రోల్‌బంక్ వెనుక భాగంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కాంపౌండర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు సోమవారం ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై కొందరు పెద్దలు రంగంలోకి దిగి రాజీకి యత్నాలు చేపట్టారు. చివరకు వైద్యుడు, మృతుడి కుటుంబసభ్యుల మధ్య రాజీకుదిరినట్టు సమాచారం. కారేపల్లి మండలం దుబ్బతండా పంచాయతీ గంగారంతండాకు చెందిన బానోతు రంజిత్‌కుమార్(22) నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మూడేళ్లుగా కాంపౌండర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి 7 :30 నిమిషలకు విధులు ముగించుకున్నాడు. ఒక పేషంట్‌కు సెలైన్ కూడా అమర్చాడు. ఆ తర్వాత 15 నిమిషాలకే అతను మృతి చెందాడు. అయితే మరో కాంపౌండర్ మృతుడి కటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. అయితే అప్పటికే అక్కడికి చేరకున్న టుటౌన్ పోలీసులు ఆ మతదేహాన్ని వెంటనే ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుంచే పలువురు రాజీ రాజీ యత్నాలు ప్రారంభించారు. వైద్యులు, మృతుడి కుటుంబసభ్యులతో రహస్య సమావేశం నిర్వహించినట్టు సమాచారం. పెద్దమొత్తాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు ఇచ్చేందుకు ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు అంగీకరించినట్టు తెలిసింది.





ఆసుపత్రి ఎదుట బైఠాయించిన మృతుడి కుటుంబసభ్యులు, పోలీసులతో బంధువుల వాగ్వాదం

నిజాలను తేల్చాలి

కాంపౌండర్ మృతివార్త తెలిసిన నంగరాభేరీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేళోతు రవిచంద్రచౌహాన్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు కిషన్‌నాయక్ తదితరులు ఆసుపత్రికి వచ్చారు. కాంపౌండర్ మృతిపై విచారణ చేసి నిజాలను తేల్చాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కాగా మృతదేహాన్నిర హడావుడిగా తరలించడం , పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వడం పరిగణలోకి తీసుకుంటే కాంపౌండర్ మృతిపై అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. టీడీపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా భిక్షపతి రాథోడ్, లంబాడీవిద్యార్థి సంఘం నాయకులు అనిల్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షుడు శ్రీకాంత్‌నాయక్, మృతుడి కుటుంబసభ్యుల ఆందోళనకు మద్దతు ఇచ్చారు.

36వ డివిజన్‌లో హరితహారం

మయూరి సెంటర్: హరిత హారం కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని 36వ డివిజన్ మామిళ్లగూడెంలో సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ సుబ్బయ్య, కార్పొరేటర్ నాగండ్ల దీపక్‌చౌదరీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ నిర్మాణకర్త ఏలూరి నాగేశ్వరరావు, ప్రభాకరరావు, ఫరీద్, రామకృష్ణ, వెంకటపుల్లయ్య పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న దృశ్యం

ఆర్టీసీలో రక్తదానశిబిరం

సాంస్కృతికం: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గల వైద్యశాలలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రమాదరహిత వారోత్సవాల్లో భాగంగా ఈ శిబిరం నిర్వహించినట్లు ఆర్టీసీ ఆర్ఎం శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 40మంది సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవీఎం జగన్, ఆర్టీసీ సీనియర్ వైద్యుడు డాక్టర్ గిరిసింహారావు, డీఎం నారాయణ, ఎస్ఐ స్వామి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

హాస్టల్ ఫీజుకు రూ. 35వేల అందజేత



నగదు అందజేస్తున్న దృశ్యం

సాంస్కృతికం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో ఉచితంగా సీటు వచ్చినప్పటికీ హాస్టల్ ఫీజు చెల్లించలేని ఓ విద్యార్థినికి లయన్స్‌క్లబ్ ప్లాటినమ్ అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, తన్నీరు వెంకటేశ్వరరావు రూ. 35,500 సహాయం చేశారు. నగరానికి చెందిన కృష్ణారావు ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. అతని కుమార్తె గ్రాహికకు కొత్తగూడెం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వచ్చింది. ఆమె హాస్టల్ ఫీజు కూడా చెల్లించలేదని స్థితిలో కృష్ణారావు ఉండడంతో వారు ఆర్థిక సహాయం చేశారు.

26వ డివిజన్‌లో మేయర్ పర్యటన

బైపాస్‌రోడ్: నగరంలోని 26వ డివిజన్ వికలాంగులకాలనీలో మేయర్ పాపాలాల్ సోమవారం పర్యటించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ పగడాల నాగరాజు తో కలిసి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం శ్రీరాంగిరి ప్రాంతంలో నీరు నిలిచిన గుంతలలో చేపలను, ఆయిల్ బాల్స్‌ను వేసే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మేయర్

శ్రీబాలాజీ ఎస్టేట్స్‌కు

ఐఎస్‌వో 9001: 2015 గుర్తింపు

● నాణ్యతా ప్రమాణాలతోనే గుర్తింపు: వత్సవాయి రవి



గుర్తింపు పత్రాన్ని చూపిస్తున్న శ్రీబాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

రఘునాథపాలెం: రియల్‌వ్యాపారంలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన శ్రీబాలాజీఎస్టేట్స్‌కు ఇంటర్నేషల్ స్టాండర్డ్ కమిటీ(ఐఎస్‌వో) గుర్తింపు లభించింది. సంస్థకార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీబాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఈ వివరాలు వెల్లడించారు. 15 ఏళ్లుగా వ్యాపారరంగంలో ఉం టూ ఆయా వ్యాపారాల్లో నిబద్ధత, నాణ్యత పాటిస్తూ వందల మందికి ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. రియల్ వ్యాపారం డీలా పడిన సమయంలో కూడా మొక్కవోని ధై ర్యంతో శ్రీగంధం, మలబారు మొక్కలునాటి రియల్ రంగానికి కొత్త గుర్తింపు తెచ్చామన్నారు. నేలను,చెట్టును నమ్ముకున్నవారికి కచ్చితంగా మేలు జరుగుతుందని తమ సంస్థ నిరూపించిందన్నారు. ఇంటర్నేషనల్ ప్రమాణాలు పాటించడంతో ఇంటర్నేషనల్ సర్టిఫికెషన్ ప్రైవేటు లిమిటెడ్ నుంచి గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ గుర్తింపు 2022 వరకు అమలవుతుందని వివరించారు. ఈ సందర్భంగా రవిని పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం సోమయ్య, మార్కెటింగ్ డైరెక్టర్లు తాజుద్దీన్, కమలాకర్, చారిశ్రీశైలం, బాబురావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	44
వంకాయ	30
బెండకాయ	30
పచ్చిమిర్చి	46
కాకరకాయ	40
బీరకాయ	30
సొరకాయ	20
దొండకాయ	20
పొట్లకాయ	30
దోసకాయ	30
చిక్కుడు	50
గోరుచిక్కుడు	30
క్యాబేజీ	20
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	60
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	80
క్యాప్సికం	54
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	20

- ఖమ్మం స్పోర్ట్స్

'పాఠశాల అబివృద్ధికి కృషిచేయాలి'

ఖమ్మంరూరల్: విద్యాకమిటీలు గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, ఆరెంపుల సర్పంచ్ జగదీష్ తెలిపారు. మండల పరిధిలోని ఆరెంపుల ప్రాథమిక, పాఠశాలలో సోమవారం విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించారు. కమిటీచైర్మన్‌గా పప్పుల వెంకటరమణను ఎన్నుకున్నారు.హైస్కూల్ హెచ్‌ఎం ప్రసాద్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పద్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

వర్షాల కోసం గంగామాతకు పూజలు

నాయకన్‌గూడెం (కూసుమంచి): వానలు కురవాలని, పంటలు బాగా పండాలని మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన యాదవులు గంగామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏటా వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కుటుంబాలకు చెందిన ప్రజలు వర్షాల కోసం సాంప్రదాయ పూజలు నిర్వహిస్తారు. ఈక్రమంలో సోమవారం గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలకు చెందిన యాదవులు గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. పొట్టేళ్లను బలి ఇచ్చారు. అనంతరం వరదపాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవసంఘం కులపెద్ద గడ్డం గంగయ్య, కన్వీనర్ కాసాని గురవయ్య, బాధ్యులు లింగయ్య, బాలిన పాపయ్య, చెట్ల లింగయ్య, పుల్లయ్య, పిచ్చయ్య, మురళి, వెంకటరమణ, బింగి ఉప్పయ్య, బయ్యా వినయ్ దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్'కు కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడులోని ప్రభుత్వభూమిని డబుల్‌బెడ్‌రూం పథకం లబ్ధిదారులకు పంపిణీచేయాలని కోరుతు సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణవేణికి వినతిపత్రం అందించారు. గ్రామంలో ప్రభుత్వ భూమిఅన్యాక్రాంతం కాకుండా డబుల్‌బెడ్‌రూం పథకానికి వినియోగించుకోవాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి ఎ.నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

మట్టిట్రాక్టర్లు పట్టివేత

ఖమ్మంరూరల్: మండలపరిధిలోని ఆరెంపుల నుంచి వరంగల్‌క్రాస్‌రోడ్డుకు ట్రాక్టర్లలో అక్రమంగా మట్టి తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు ఆర్‌ఐ జగదీష్ దాడిచేసి పట్టుకున్నారు. మూడు ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలాయానికి తరలిచి కేసు నమోదుచేశారు.

బ్యాండ్‌సెట్ పోటీల్లో నవోదయ విద్యార్థులు

నాలుగు రాష్ట్రాల నుంచి 27 పాఠశాలలు

పాలేరు (కూసుమంచి): పాలేరు జవహర్ నవోదయ విద్యార్థులు క్లస్టర్‌స్థాయి బ్యాడ్‌సెట్ పోటీల్లో పాల్గొన్నారు. నవోదయ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా నవోదయ విద్యాలయ సమితి అవాకశాలను అందిస్తుంది. ఈవిద్యాసంవత్సరం నుంచి క్లస్టర్, రీజనల్‌స్థాయిల్లో బ్యాండ్‌సెట్ పోటీలను నిర్వహిస్తుంది.



నవోదయ విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

తొలుత క్లస్టర్‌స్థాయి పోటీలను నిర్వహించి, బెంగుళూరులో జరిగే రీజనల్ ఎంపికలో పాల్గొంటారు. క్లస్టర్‌స్థాయిలో 10నిమిషాల నిడివిగల చిత్రీకరణను బెంగుళూరు పంపించారు. క్లస్టర్‌స్థాయిలో ఏపీ నుంచి అనంతపూర్, కృష్ణ, తెలంగాణ నుంచి ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, కర్ణాటక నుం చి 13, కేరళ నుంచి ఆరు నవోదయాలు క్లస్టర్ స్థాయి పోటీల్లో నాలుగు రాష్ట్రాల పరిధిలోని మొత్తం 27 నవోదయాలు తలపడుతాయి. ఖమ్మం నవోదయ నుంచి ప్రత్యేక శిక్షణ ద్వారా ఈపోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. పోటీల ఎంపికలో గార్డ్ ఆఫ్ ఆనర్, బ్యాండ్ డ్రెస్, మార్చింగ్, ఫార్మేషన్, ప్రదర్శనలకు కేటాయించిన మార్కుల ద్వారా రీజనల్ ఎంపికలు బెంగుళూరులోని న్యాయనిర్ణేతల ద్వారా జరుగనున్నాయని ప్రిన్సిపాల్ సురేందర్ పాటి తెలిపారు. విద్యాలయంలో ఈకార్యక్రమానికి కమిటీ సభ్యులుగా వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, రాజేశ్వరరావు, సురేష్ కుమార్, టీవీవీ రావు, వేణుగోపాల్, కామేశ్వరిని ఎంపికచేశారు. పోటీలలో పాల్గొన్న 32 మంది విద్యార్థులను విద్యాలయ ప్రిన్సిపాల్ సురేందర్‌పాటి అభినందించారు.

బాలకార్మికుల రక్షణకోసం ఆపరేషన్ 'ముస్కాన్'

రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్

ఖమ్మంరూరల్: బాలకార్మికుల రక్షణ కోసం ఆపరేషన్ ముస్కాన్ టీం అందుబాటులో ఉంటుందని ఖమ్మంరూరల్ ఏసీపీ సురేష్‌కుమార్ తెలిపారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ ముస్కాన్ జులై ఒకటి నుంచి 31 వరకు డివిజన్ పరిధిలో నిర్వహించామన్నారు. రూరల్ సబ్‌డివిజన్ పరిధిలో మొత్తం 31 కేసులు నమోదుచేసి 39మంది బాలకార్మికులకు విముక్తి కలిగించామన్నారు. అందులో 30మందిబాలురు, తొమ్మిదిమంది బాలికలు ఉన్నారన్నారు. అందులో ఐదుగురు గురుబాలురు యుపీ, రాజస్తాన్, బీహార్‌కుచెందినవారున్నారనర్నారు. అంతేకాకుండా పాఠశాల మానేసి వీదులలో తిరుగుతున్న పిల్లలను గుర్తించామన్నారు. వీరందరీని సీడబ్ల్యూసీ ముందుప్రవేశపెట్టి చిల్డ్రన్ కేర్‌కు పంపించామన్నారు. దీంతోపాటు సబ్ డివిజన్‌పరిధిలోని ఎన్‌జీవో హోమ్స్‌ని తనిఖీ చేశామన్నారు. ముస్కాన్ టీంకి రూ.మూడువేలు నగదు పారితోషికం అందించారు. సమావేశంలో రూరల్ సీఐతిరుపతిరెడ్డి, ఎస్‌ఐ చిరంజీవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజుపేటతండాలో బంజారాల తీజ్‌సందడి



తీజ్‌వేడుకల్లో పాల్గొన్న వెంకట వీరయ్య

కూసుమంచి: మండలంలోని రాజుపేట తండాలో బంజారాల పండుగ తీజ్ వేడుకలలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న వేడుకలు సోమవారం ముగిశాయి. స్వగ్రామం రాజుపేటలో జరిగిన తీజ్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని వెంకటవీరయ్య తెలిపారు. ఈసందర్భంగా గిరిజనులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు చినవీరయ్య, షరీఫ్, ప్రభాకర్‌రెడ్డి, సేట్‌రాం, ఫుల్‌సింగ్, దేశీరాం, తదితరులు పాల్గొన్నారు.

'దరఖాస్తుదారులందరికీ రుణాలివ్వాలి'

కేవీపీఎస్ డిమాండ్

తిరుమలాయపాలెం: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరికి రుణాలు ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్రనాయకులు కొమ్ముశ్రీను కోరారు. సోమావరం తిరుమలాయపాలెంలో కేవీపీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత నిరుద్యోగులు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికి కాకుండా గ్రామానికి రెండు యూనిట్లకు మాత్రమే రుణాలు ఇవ్వడం అన్యాయమన్నారు. దరఖాస్తుదారులందరికి నేరుగా రుణాలు ఇవ్వాలన్నారు. ఈసమావేశలో సుందర్‌రావు, దుర్గాప్రసాద్, మల్సూర్, మల్లయ్య, రమేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై కేసు నమోదు

తిరమలాయపాలెం: బాలకార్మికులతో పనిచేస్తున్న కాంట్రాక్టర్‌పై సోమవారం తిరుమలాయపాలెం పోలీసలు కేసు నమోదుచేశారు. కొక్కిరేణి స్టేజీసమీపంలో ఎస్సారెస్పీ కాలువ పనులకు చర్ల, కొణిజర్ల మండలాలకు చెందిన కూలీలు వస్తుంటారు. కూలీలతో పాటు పసుపుల నాగరాజు పనికి వస్తుండేవాడు. పోలీసులకు సమాచారం రావడంతో ఆ బాలకార్మికుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. కాంట్రాక్టర్‌అఫ్జల్‌పై కేసు నమోదుచేశారు.

వృద్ధుల పింఛన్ కష్టాలు..

బ్యాంకుల వద్ద పడిగాపులు ● సౌకర్యాలు కల్పించని అధికారులు

కూసుమంచి: మండలంలో పింఛనుదారుల అవస్థలు కొనసాగుతున్నాయి. ప్రతినెల పింఛన్‌సొమ్ము పొందేందుకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాఫ్ట్‌వేర్ పనిచేయడం లేదని, మీసేవా నిర్వహకుడి అకౌంట్లో నోక్యాష్ చెప్పడంతో ఎండలోనే గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. మండలంలో ఎనిమిదివేల మంది లబ్ధిదారులు ఉండగా కూసుమంచిలోని ఎస్‌బీఐ శాఖలో సుమారు ఐదువేలకు పైగా పింఛనుదారుల ఖాతాలు ఉన్నాయి. ఈనెల రెగ్యులర్ కౌంటర్ల ద్వారా కాకుండా బ్యాంకు ఆవరణలోనే మినీ బ్యాంకు పేరిట మీసేవ నిర్వహకుడికి బాధ్యత అప్పగించడంతో పింఛనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పింఛన్‌సొమ్ము పంపిణీ తీరు మార్చి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.






పింఛన్‌కోసం కూసుమంచి బ్యాంకు ఎదుట వృద్ధుల ఇబ్బందులు

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలో
కొండాపురం పాఠశాలకు ద్వితీయ బహుమతి

ఖమ్మంరూరల్: ఖమ్మంజిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయిలో కల్లూరులో జరిగిన జిల్లాస్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో ఖమ్మం రూరల్ మండలం కొండాపురం పాఠశాల బాలికల జట్లుకు ద్వితీయ స్థానం లభించినట్టు పాఠశాల హెచ్‌ఎం పద్మ తులసి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజేతలను సిబ్బంది అభినందించారు.

యువజన సంఘం ఆధ్వర్యంలో హరితహారం

రాజేశ్వరపురం(నేలకొండపల్లి): మండల పరిధిలోని రాజేశ్వరపురంలో యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ ఏసు ప్రారంభించారు. నాటిన మొక్కలకు యువజన సంఘం సభ్యులు ట్రీగార్డులు సైతం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యలమద్ది వెంకటేశ్వరరావు, ఆత్మ డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యలమద్ది లెనిన్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దండా రంగయ్య సభ్యులు పుసులూరి రమేష్, సతీష్, దండా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.